


# విజయభాను

45వ వార్షికోత్సవం
విజయభాను

విశాఖపట్నం, గురువారం 02-06-2022 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 45 సంచిక : 218 పేజీలు : 08 వెల : 1 రూపాయి

## లంచం అడిగితే యాప్ ద్వారా ఫిర్యాదు చేయండి

### అవినీతిని నిరోధించడానికి మరో విప్లవాత్మక మార్పు

### ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



అమరావతి: ప్రభుత్వ శాఖల్లో అవినీతిని నిరోధించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి జగన్ ఆదేశాల మేరకు అవినీతి నిరోధక శాఖ (అనిశా) కొత్తగా మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. స్పందనపై సమీక్షలో భాగంగా తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యాప్‌ను సీఎం ప్రారంభించారు. 'ఏసీబీ 14400' పేరుతో మొబైల్ యాప్‌ను అవినీతి నిరోధకశాఖ రూపొందించింది. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ... ప్రభుత్వ విభాగాల్లో ఎక్కడైనా లంచం అడిగితే ఎవరైనా యాప్ ద్వారా ఫిర్యాదు పంపవచ్చని సీఎం తెలిపారు. ఫిర్యాదుకు తరువాయి 2లో..



## కలెక్టర్లు, ఎస్పీలతో సీఎం జగన్ సమీక్ష




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, జాయింట్ కలెక్టర్ లతో బుధవారం ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఎన్ఆర్ఈజీఎస్, లేబర్ బడ్జెట్, గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ (రూరల్), ఏఎంసియూ, బిఎంసియూల నిర్మాణం, వైయస్సార్ డిజిటల్ లైబ్రరీ బిల్డింగ్స్, హౌసింగ్, హౌస్ సైట్ ప్రోగ్రామ్, జగనన్న భూ హక్కు మరియు భూరక్ష (సర్వే), స్పందన గ్రీవెన్స్, వ్యవసాయ సంసిద్ధత ఖరీఫ్ - 2022, జాతీయ రహదారులు, ఇరిగేషన్ కొరకు భూసేకరణ తదితర అంశాలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. మల్లిఖార్జున, జి వి యం సి కమిషనర్ లక్ష్మీశ, పిడి హౌసింగ్ శ్రీనివాసరావు, పిడి డ్వామా, యస్ సి పంచాయతీ రాజ్, ఎడి సర్వే సంబంధిత శాఖల అధికారులు సమీక్షలో పాల్గొన్నారు.



## ప్రతీ జిల్లాకు ఒక అంబులెన్సు

### ఏపీ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నందున ఇక్కడి అవసరాలు తీర్చడం బాధ్యత : రాజ్యసభ సభ్యులు సురేష్ ప్రభు




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఏపీ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నందున ఇక్కడి అవసరాలు తీర్చడం తన బాధ్యత అని రాజ్యసభ సభ్యులు శ్రీ సురేష్ ప్రభు పేర్కొన్నారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డా. ఏ మల్లికార్జున తో కలిసి ఎంపీ అభివృద్ధి నిధులతో కొనుగోలు చేసిన అత్యాధునిక లైఫ్ సపోర్టెడ్ అంబులెన్స్ ను ప్రారంభించి తాళం చేతిని జిల్లా కలెక్టర్ కు అందజేశారు.ఈ సందర్భంగా సురేష్ ప్రభు మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో రోగులకు అంబులెన్స్ సేవలు ఎంతైనా అవసరమన్నారు. ఏపీలో ప్రతి జిల్లాకు ఒక అంబులెన్స్ ను కేటాయిస్తున్నామన్నారు. అలాగే ప్రతి జిల్లాకో నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని మంజూరు చేశామన్నారు. ఈ కేంద్రాల ద్వారా యువతలో దాగి ఉన్న నైపుణ్యత, ఆలోచనలు, సామర్థ్యం మెరుగుపరచే అవకాశం ఉందన్నారు. యువతకు తరువాయి 2లో..

## దేవుని సన్నిధిలోనూ అయ్యన్నది అదే బుద్ధి

### - ట్విట్టర్ వేదికగా ఎంపీ(రాజ్యసభ) విజయసాయిరెడ్డి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : కనకపు సింహాసనం మీద అయినా, కలియుగ వైకుంఠంలో అయినా కుక్కది ఒకటే బుద్ధిని, తిరుమలేశుని సన్నిధిలో తెదేపా నేత చింతకాయల అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలపై రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. ప్రదేశం ఏదైనా అయ్యన్న వక్రబుద్ధి మాత్రం మారదని అన్నారు. బుధవారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలపై స్పందించారు. మే 31 వరకు రాష్ట్రాలకు బకాయి ఉన్న జి ఎస్ టి పరిహారాన్ని కేంద్ర ప్రభుత్వం చెల్లించినందుకు ధన్యవాదములు వ్యక్తం చేసారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా తరువాయి 2లో..



ఏపీ గవర్నర్ కార్యాలయంలో గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్ ను మర్యాదపూర్వకంగా కలుసుకుని అమరావతిలో కొత్తగా నిర్మించిన వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం ప్రారంభోత్సవానికి ఆహ్వానించిన టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి.

## స.హా. చట్టం దరఖాస్తులు పరిష్కరించండి



### - సమాచార హక్కు కమిషనర్ బి. వి. రమణ కుమార్

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : స. హ. చట్టం ద్వారా దరఖాస్తుదారుడు అడిగిన సమాచారాన్ని నిర్దిష్ట సమయానికే అందించాలని సమాచార హక్కు కమిషనర్ బి. వి. రమణ కుమార్ తెలిపారు. బుధవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయంలో జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశతో కలసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.టి.ఐ. కమిషనర్ జివిఎంసి అధికారులతో మాట్లాడుతూ రాజ్యాంగంలో పొందుపరచిన విధంగా అర్జీదారునకు సమాచారం హక్కు ద్వారా పెట్టుకున్న దరఖాస్తులను పరిశీలించి, గడువులోపల వారికి అందించాలని తెలిపారు. ప్రతి దరఖాస్తును రిజిస్టర్ లో నమోదు చేసి సమయం మించిపోకుండా వారు అడిగిన విధంగా సమాచారాన్ని అందించాలని, ఎక్కువ పేజీల సమాచారం కావాలని అడిగిన యెడల తరువాయి 2లో..



## మలేరియా నివారణ మాసోత్సవాలు కార్యక్రమానికి జెండా ఊపి ప్రారంభించిన ఎంపీ సురేష్ ప్రభు మరియు జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లిఖార్జున



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : మలేరియా నివారణ మాసోత్సవాలు సందర్భంగా ప్రతి సంవత్సరం జూన్ నెలను యాంటీ మలేరియా నెలగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా వైద్యాధికారిణి డా.విజయలక్ష్మి పేర్కొన్నారు. బుధవారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలో రాజ్యసభ ఎం.పి సురేష్ ప్రభు, జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లిఖార్జున యాంటీ మలేరియా మాసోత్సవాల సందర్భంగా జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారిణి డా. విజయ లక్ష్మి మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభానికి ముందు మలేరియా వ్యాప్తి , దోమలు పెరిగే ఆవాసాలు, వాటి నిర్మూలన పద్ధతులు పై ప్రజలలో అవగాహన స్థాయిని మెరుగుపరచడం మరియు మలేరియా నిర్మూలన లో సమాజ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అన్నారు. నూతన ఆవిష్కరణలతో మలేరియా వ్యాధి భారాన్ని తగ్గించి ప్రాణాలను కాపాడుకుందాం అనే నినాదం తో ఈరోజు ఈ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ నెల అంతా జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు, విద్యా సంస్థలలో మలేరియా నిర్మూలన పై పోటీ పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. గత సంవత్సరం మలేరియా నమోదైన ప్రాంతాలలో మాస్ స్క్రీనింగ్

కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మాధవ్, జిల్లా మలేరియా అధికారి వై . మణి , జీవీఎంసీ జోనల్ కమిషనర్ రమణ మూర్తి , ఇతర ప్రోగ్రాం ఆఫీసర్స్ పాల్గొన్నారు. తదుపరి ర్యాలీ కలక్టరేట్ నుండి ఎ. వి. ఎన్. కళాశాల వరకు నిర్వహించారు.



## పెల్విక్ ఫ్లోర్ సమస్యలపై గీతం వెబ్‌నార్



సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) : పెల్విక్ ఫ్లోర్‌గా వ్యవహరించే మానవ కటి ప్రాంతంలో స్త్రీ, పురుషులకు ఎదురయ్యే జీవితకాల సమస్యలపై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఫిజియోథెరపి ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక వెబ్‌నార్‌ను నిర్వహించారు. జాగో హెల్త్ సంస్థ పెల్విక్ ఫ్లోర్ ఫిజియోథెరపి విభాగం అధిపతి డాక్టర్ ఉమా వెంకటేశ ముఖ్యఅతిధిగా హజరై ప్రసంగించారు. శరీరంలోని మూత్రాశయం, ప్రత్యుత్పత్తి వ్యవస్థ వంటివి ఉండే కటి ప్రాంతంలో వివిధ కారణాల వల్ల కండరాలు వదులుగా మారడం వల్ల మూత్ర సమస్యలు, ప్రత్యుత్పత్తి సమస్యలు ఎదురవుతాయని తెలిపారు. వీటిని శిక్షణ పొందిన ప్రత్యేక పెల్విక్ ఫ్లోర్ ఫిజియోథెరపి నిపుణుల సహయంతో వ్యాయామ పద్దతుల ద్వారా నివారించ వచ్చునని తెలిపారు. అలాగే బయోఫీడ్‌బ్యాక్ థెరపి ద్వారా కటి ప్రాంతంలో కండరాల కదలికను డిజిటల్ తెరపై పరిశీలిస్తూ నియంత్రించ వచ్చునని అమె వివరించారు. స్త్రీలలో రుతుచక్రంలో మార్పులు, థైరాయిడ్ సమస్యలు, అధిక బరువు, దగ్గినప్పుడు మూత్రం రావడం వంటి సమస్యలు ఎదురైనప్పుడు విధిగా పెల్విక్ ఫ్లోర్ ఫిజియోథెరపి నిపుణుల సహయం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమానికి గీతం స్కూల్ ఆఫ్ ఫిజియోథెరపి సహయ ప్రొఫెసర్ డాక్టర్ అనిష్మ చోగట్ సంధానకర్తగా వ్యవహరించారు. స్కూల్ ఆఫ్ ఫిజియోథెరపి డైరక్టర్ డాక్టర్ మాధురి ఖాశీ ఫిజియోథెరపి శిక్షణ కార్యక్రమాలను వివరించారు.

## ఈదురు గాలులకు విరిగిపడ్డ చెట్లు

**- ఎయిర్ పోర్ట్ సమీపంలో హైవేపై ట్రాఫిక్ కు అంతరాయం**

**- విరిగిపడ్డ చెట్లను తొలగించి ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా చేసిన పోలీసులు**



విశాఖపట్నం సిటీ (విజయభాను న్యూస్): విశాఖపట్నం సిటీ పోలీస్ కమీషనర్ సిహెచ్. శ్రీకాంత్ (ఐపీఎస్) ఉత్తర్వులు మేరకు సబ్ ఇన్స్పెక్టర్లు మరి ఇన్స్పెక్టర్లు వారి సిబ్బందితో కలిసి వారి వారి పోలీస్ స్టేషన్ పరిధిలలో జంక్షన్ల వద్ద ట్రాఫిక్ను నియంత్రిస్తూ, ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై తగు చర్యలు తీసుకుంటూ, వాహనాలను తనిఖీ చేస్తూ, ఈదురు గాలులు వలన రోడ్డుకు అడ్డంగా నేలకొరిగిన చెట్లను ట్రాఫిక్ విభాగము మరియు ఎల్ & ఓ భాగము తొలగించి ట్రాఫిక్ ను క్లియర్ చేస్తూ యూనిఫాంలో విజువల్ పోలీసింగ్ విధులు నిర్వహించడం అయినది.

## మూడవ జోన్ లో బహిరంగ వేలం ప్రకటన

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ జోన్-3(ఆశీల్ మెట్ట) పరిధిలోని దొండపర్తి కళ్యాణమండపం మద్దిలపాలెం మార్కెట్ ఆశీలు, డైమండ్ పార్క్, వాణిజ్య సముదాయంలో షాప్ రూమ్ నెంబరు-10, మరియు ఖాళీగా ఉన్న దుకాణాలకు తేది.08-06-2022న ఉదయం 11.00గంటలకు జోన్-3 కార్యాలయం వద్ద బహిరంగ వేలం నిర్వహించబడుతుందని జోనల్ కమిషనర్ శివ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున, వేలంపాటలో పాల్గొనదలచిన సంస్థలు, వ్యక్తులు వేలంపాటలో పాల్గొనవలసినదిగా తెలియజేయడమైనది. ఇతర వివరాలకు జోన్-3 కార్యాలయం పనివేళలలో పర్యవేక్షకుని సంప్రదించగలరని తెలియజేయడమైనది.

మొదటి పేజీ తరువాయి

## లంచం అడిగితే యాప్ ద్వారా ఫిర్యాదు చేయండి

తమ దగ్గరున్న డాక్యుమెంట్లను వీడియో, ఆడియో, ఫొటో ఆధారాలను ఏసీబీకి పంపించే అవకాశం ఉందన్నారు. ఫిర్యాదు రిజిస్టర్ చేయగానే మొబైల్‌కు రిఫరెన్స్ నంబరు వస్తుందన్నారు. అవినీతిని నిరోధించడానికి మరో విప్లవాత్మక మార్పును తీసుకువస్తున్నామన్నారు. ఫిర్యాదులను ఏసీబీ నేరుగా సీఎంవోకు నివేదిస్తుందని చెప్పారు. ప్రతి కలెక్టర్, ఎస్పీకి అవినీతి నిరోధంలో బాధ్యత ఉందన్న సీఎం.. అవినీతిపై ఎలాంటి ఫిర్యాదు వచ్చినా వెంటనే స్పందించి అంకిత భావంతో అవినీతిని ఏరిపారేయాల్సిన అవసరం ఉందన్నారు. మన స్థాయిలో అనుకుంటే.. 50శాతం అవినీతి అంతం అవుతుందని, మిగిలిన స్థాయిలో కూడా అవినీతిని ఏరిపారేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అవినీతి లేని పాలన అందించడం మన అందరి కర్తవ్యమని, ఎవరైనా పట్టుబడితే కచ్చితంగా కఠిన చర్యలు ఉంటాయని సీఎం స్పష్టం చేశారు.

## ప్రతీ జిల్లాకు ఒక అంబులెన్స్



మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించవచ్చు అన్నారు. అల్లూరి సీతారామరాజు నడయాడిన ప్రాంతం మంప గ్రామానికి కోటి రూపాయలు కేటాయించామని సురేష్ ప్రభు వెల్లడించారు. ఈ సందర్భంగా గా జిల్లా కలెక్టర్ డా. ఏ. మల్లికార్జున మాట్లాడుతూ గౌరవ రాజ్యసభ సభ్యులు సురేష్ ప్రభు జిల్లాకు ఒక అంబులెన్స్, నైపుణ్యత అభివృద్ధి కేంద్రం మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కేంద్రం విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మాధవ్, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, మాజీ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు , జిల్లా వైద్యాధికారిని డా.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## దేవుని సన్నిధిలోనూ అయ్యన్నది అదే బుద్ధి

సీతారామన్ చొరవ తీసుకొని రాష్ట్రాలకు ఆర్థిక వనరులు సమకూర్చారని, ఆర్థిక లోటు ఉన్నప్పటికీ జి ఎస్ టి పరిహారం విడుదల చేయడాన్ని ఆయన, కొనియాడారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ఈ నిధులు రాష్ట్రంలో జరుగుతున్న అనేక అభివృద్ధి పనులకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

## స.హ. చట్టం దరఖాస్తులు పరిష్కరించండి

ప్రతి పేజీకి నిర్ణీత ధర చెల్లించిన యెడల వారికి జెరాక్స్ కాపీలు అందించాలని సూచించారు. నిర్ణయించిన సమయానికి సమాచారం అందించని యెడల ఆ సెక్షన్ పి.ఐ.ఒ. బాధ్యత వహించవలసి ఉంటుందని తెలిపారు. సమాచారం అందించడంలోని లోటుపాటులను అధికారులకు క్షుణ్ణంగా వివరించారు. అర్జీదారునకు పంపిన ప్రతి అర్జీని రిజిస్టర్ పోస్ట్ ద్వారా లేదా స్వయంగా అందించి వారి నుండి ఎక్నాలడ్జమెంట్ తీసుకొని పైలులో భద్రపరచాలని, ఆర్.టి.ఐ. అర్జీలు త్వరితగతిన ఏ విధంగా పూర్తిచేయాలో అధికారులకు సూచనలు ఇచ్చారు. ఆర్.టి.ఐ. ఆర్జీలను పరిశీలించుటలోను, తీసుకొనుటలో ఆర్జీలదారుల నుండి ఇబ్బందులు ఏమైనా ఎదురవుతున్నవా లేదా అని అడిగితెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఎస్. ఎస్. వర్మ, ప్రధాన ఇంజినీరు రవికృష్ణ రాజు, జె.డి.(అమృత్) విజయ భారతి, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్ జి శాస్త్రి, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ సి. వాసుదేవ రెడ్డి, సెక్రటరి ఎంవిడి ఫణిరాం, ఎ.డి.(హార్టికల్చర్) ఎం. దామోదర రావు, చీఫ్ సిటీ ప్లానర్ ఎ. ప్రభాకర రావు, అందరు జోనల్ కమిషనర్లు, అందరు పర్యవేక్షక ఇంజినీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిర్మూలనకు నగరవాసులు ముందుకు రావాలి

### - జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ





విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ప్లాస్టిక్ నిర్మూలనకు నగర ప్రజలు ముందుకు రావాలని జివిఎంసి కమీషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ పేర్కొన్నారు. బుధవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జోన్-3లో సీతమ్మధార రైతుబజార్ ను సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రైతులతో పాటు విన్యోగాదారులు ప్లాస్టిక్ ను విడనాడి వస్త్ర సంచులను వినియోగించాలని, బజారులోని ప్రతి ఒక్క రైతుకు, వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు. ప్లాస్టిక్ వలన భావి తరాలకు జరిగే నష్టాన్ని వివరిస్తూ కమిషనర్ బజారులో అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ కవర్లలో కాయగూరలు పట్టుకెల్తున్న వినియోగదారుల వద్దకు కమిషనర్ స్వయంగా వెళ్లి వారికి అవగాహన కల్పిస్తూ, ప్లాస్టిక్ సంచిని తీసుకొని కాయగూరలను వస్త్ర సంచులలోనికి మార్చి వారికి అందించారు. జూన్-5వ తేదీన పర్యావరణ దినోత్సవ సందర్భంగా ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించడం జరుగుతుందని, ప్లాస్టిక్ సంచులు బదులు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేసహించుకోవాలని రైతులకు, వినియోగదారులకు, ప్రజలకు సూచించారు. “మన నగరం - మన బాధ్యత” అని ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ప్లాస్టిక్ నిర్మూలనకు జివిఎంసి యంత్రాంగానికి సహకరించాలని, తద్వారా విశాఖను ప్లాస్టిక్ ఫ్రీ సిటీగా దేశంలోనే ఆదర్శంగా నిలుపుదామని తెలిపారు.

ఈ పర్యటనలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్ జి శాస్త్రి, జోనల్ కమిషనర్ శివ ప్రసాద్, ఎఎంఒహెచ్ డాక్టర్ రాజేష్, ఎసిపి వెంకటేశ్వరరావు, కార్యనిర్వాహక ఇంజినీరు శ్రీనివాస రావు, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్, వార్డు సచివాలయ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



*గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా యడ్లపాడు మండలం చెంఘీస్ ఖాన్ పేట లో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని ఈ 3 సంవత్సరాలలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల గురించి ఇంటి ఇంటికి తిరిగి ప్రజలకు వివరించిన రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని.*

# కనకాల పేట ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్ అందజేత



యానాం(విజయభాను న్యూస్) : కేంద్రపాలిత ప్రాంతం యానాం నియోజక వర్గంలో యానాం ఫ్రెంచ్ రోటరీ క్లబ్ ఆధ్వ ర్యంలో స్థానిక కనకాల పేట శ్రీ కామిశెట్టి శ్రీ పరశురామ వర ప్రసాదరావు నాయుడు ఉన్నత పాఠశాలకు కాకినాడ రోటరీ క్లబ్ ఆర్థిక సహాయంతో సుమారు 60 వేల రూపాయలతో కంప్యూటర్, ప్రింటర్ మరియు యూ.పి.ఎస్ కాకినాడ రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ పృధ్విరాజ్, సెక్రటరీ రాజేష్, సలాది శ్రీనివాస్ ,మాజీ అసిస్టెంట్ గవర్నర్ రవి గార్ల చేతుల మీదుగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కామిశెట్టి నెరేళ్ల లక్ష్మీకి అందజేశారు.

ఈ కార్యక్రమంలో...

యానాం ఫ్రెంచ్ రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ గాజుల శ్రీ బ్రహ్మానందం (బాబీ) కోశాధికారి తోట వినోద్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ హంసాని రాము పాల్గొన్నారు. కాకినాడ రోటరీ క్లబ్ వారికి యానాం ఫ్రెంచ్ రోటరీ క్లబ్ వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి బూడి ముత్యాల నాయుడు

## - దేవరాపల్లిలో 21 మందికి పింఛన్లు పంపిణీ



దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : మండలంలోని తారువా గ్రామంలో ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణా భివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాల నాయుడు నూతనంగా మంజూరైన పింఛను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి బూడి మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు అందరికీ పెన్షన్ అందజేయ నున్నమన్నారు. మండల కేంద్రం దేవరాపల్లి గ్రామానికి చెందిన 21 మందికి ప్రభుత్వం మంజూరు చేసిన వివిధ రకాల పింఛన్లు ను జిల్లా పరిషత్ సీఈఓ ఎం. విజయకుమార్ మండల ప్రజా ప్రతి నిధులు, వైసీపీ నాయకులు అందజేశారు. స్థానిక సచి వాలయం - 2 లో బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు, జడ్పీటీసీ కర్రి సత్యం, వెలమ, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టరులు వరదపురెడ్డి సింహాచలం నాయుడు, సిమ్మ అప్పన్న, ఎంపీడీఓ సి హెచ్. సుబ్బలక్ష్మి, సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ,మాలిబాబు, ఎంపీటీసీ మొల్లి కృష్ణమూర్తి,మండల వైసీపీ అధ్యక్షులు బూరె బాబురావు, వరదపురెడ్డి లలితా నాయుడు,వార్డు సభ్యులు, సచి వాలయం సిబ్బంది, వాలింటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీపీసీఆర్ చొరవతో

# తల్లిదండ్రుల చెంతకు శిశువు



భీమునిపట్నం(విజయభాను న్యూస్) : ఇటీవల భీమిలి మండలం మజ్జివలస గ్రామానికి చెందిన పేరాపు సాయికుమారి, సురేష్ ల మూడో ఆడ శిశువును కోన సీమ జిల్లా మలికి పురం మండలం చింతల మొరికి చెందిన దంపతులకు విక్రయించా రన్న ఆరోపణలపై రాష్ట్ర బాలల హక్కుల కమీషన్ సభ్యుడు గొండు సీతారాం మంగళవారం భీమిలి పోలీసులు ఐసీడీఎస్ సిబ్బందితో సమావేశమవ్వడం తో 24 గంటల్లోగా శిశువును తల్లిదండ్రుల చెంతకు గాని ప్రభుత్వ అధికారుల వద్దకు గానీ చేర్చాల్సిందేనంటు ఆదేశాలిచ్చారు.

ఈ ఆదేశాలతో పోలీసులు రంగ ప్రవేశం చేసి బుధవారం పసికందును కోనసీమ జిల్లా నుండి తీసుకొచ్చారు,రాష్ట్ర బాలల హక్కుల కమీషన్ మెంబర్ గొండు సీతారాం చేతులు మీదుగా దీన్ దయాళ్ పురం లోని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ ఎం.ఆర్ ఎల్.రాధ, సభ్యులు ఆర్.సూర్యనారాయణ, కే.వి.లక్ష్మి, ఎం.రజని.టి.విజయ లక్ష్మి ల సమక్షంలో శిశు వును తల్లి దండ్రులకు అప్పగిస్తూ ఆదేశాలు జారీచేశారు, శిశువు రక్షణ, సంరక్షణ తీసుకోవాలంటూ కమిటీ కౌన్సిలర్ల ద్వారా కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు సీతారాం,సిడబ్ల్యూసీ ఛైర్పర్సన్ రాధ మాట్లాడుతూ దత్తత స్వీకరణ చట్ట బద్ధంగా జరగాలి తప్ప అన్యాక్రాంతంగా ఉండ కూడదని అన్నారు,ఈ చట్టంపై సమాజంలో అవగాహనా కార్యక్రమాలు విరివిగా చేపట్టడానికి ప్రణాళికా యుతంగా నిర్మాణా త్మక పాత్ర పోషిస్తామని అన్నారు,శిశువును సురక్షితంగా తల్లిదండ్రుల చెంతకు చేర్చడంలో పూర్తిగా సహకరించిన భీమిలి పోలీసు సి ఐ వెంకటరమణ, ఎస్.ఐ. పి.రాంబాబు, ప్రసాద్, సిడిపిఓ.ఎం.శ్రీదేవి. సూపర్వైజర్ ఆర్.రాజ్యలక్ష్మి,మహిళా సంర క్షణ కార్యదర్శి నజియా తదితరులను ప్రశంసించారు.

# అమ్మఒడిని అర్హుల జాబితాలో వెంటనే చేర్చాలి : ఐద్వా, సీఐటీయూ

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్యం వలన చంద్రం పాలెం వన్నత పాఠశాల విద్యార్థులు అమ్మఒడి పథకం అర్హుల జాబితాలో లేకుండా పోయారని దీనికి ప్రభుత్వం, విద్యా శాఖ అధికారులు పూర్తి భాధ్యత వహించి అమ్మ ఒడి పథకం అందేవిధంగా చర్యలు తీసుకోవాలని,సీఐటీయూ,ఐద్వా మధురవాడ జోన్ కమిటీలు డిమాండ్ చేశాయి బుధవారం కొమ్మాది సీఐటీయూ కార్యాలయంలో విలేఖర్ల సమావేశం నిర్వహించారు.

# జడ్పిటిసికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

## చింతకాయల సుజాత ముత్యాలు



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండలం జడ్పిటిసి, మరియు జిల్లా పరిషత్తు స్టాండింగ్ ఫైనాన్స్ అకౌంట్ కమిటీ సభ్యులు పయిల సన్యాసి రాజు కుఅనకాపల్లి జిల్లా సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు ,సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు మరియు తిక్కవానిపాలెం సర్పంచ్ చేపల మసేను , గొర్లివానిపాలెం సర్పంచ్ గొర్లి గోపి, ఈ బోనంగి మాజీ ఉప సర్పంచ్ బుగిడి గోవింద్, మండల కోఆప్షన్ సభ్యులు మైలపల్లి అప్పన్న ,మాజీ ఎంపీటీసి ,చింతకాయల అమ్మోరు, మాజీ కోఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ ,సూరాడ ముత్యాలరావు ,వైయస్సార్ సీపీ నాయకులు, దూడ నూకాలు, చింతకాయల దేముడు , సమ్మంగి సోమేశ్వరరావు ,ఈరుగుల లక్ష్మీ ప్రసాద్, కణితి చినసోమేశ్వరరావు ,తదుపరి నాయ కులు మర్యాదపూర్వకంగా కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనం తరము పలువురు వక్తలు మాట్లడుతూ జడ్పి టిసి రాజు ఇటువంటి జన్మదిన వేడుకులు మరిన్నీ జరిపికోవాలానీ అకాక్షించారు.

# మనస్సు ఉన్న మహారాజు జడ్పిటిసి పియస్ రాజు

## జడ్పిటిసి జన్మదిన వేడుకుల్లో వైస్ సర్పంచ్ అలమండలి



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ జడ్పిటిసి పియస్ రాజు జన్మదినం సందర్భంగా పెదముషిడివాడ వైస్ సర్పంచ్ అలమండ నారాయణరావు,యమ్ కిరణ్ చంద్, ఒమ్మి అర్జున్ తథితర్లు మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తూలియపరిచారు. ఈ సందర్భంగా వైస్ సర్పంచ్ అలమండ నారాయణరావు మాట్లా డుతూ అతి తక్కువ సమయంలోనే జడ్పిటిసి పీఠం కైవసం చేసుకున్న మనస్సు ఉన్న మహారాజు పరవాడ జడ్పిటిసి సభ్యులు పియస్ రాజు అని కొనియాడారు. అయన ఇటువంటి జన్మదిన వేడుకులు మరిన్నీ జరిపికోవాలానీ రానున్న రోజుల్లో అయన మరిన్నీ ఉన్నత పదవులు పోందాలానీ పలువురు అకాక్షించారు. ఈ కార్యక్రమంలో వైసిపి సిఇసి సభ్యులు పైల శ్రీనువాసురావు, కేబుల్ అప్పారావు మరియు పచ్చిగోరు వానిపాలెం వైసిపి కార్యకర్తలు తథితర్లు పాల్గోన్నారు.



కొత్త వెంకోజిపాలెం గ్రామ సేవా సంఘం ఆధ్వర్యంలో వైభవ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం మరియు విగ్రహ ప్రతిష్టకు ముఖ్యఅతిథిగా 35వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు హాజరయ్యారు. స్వామి వారిని దర్శించి ఆశీర్వాదం తీసుకున్నారు. స్వామి వారి ఆశీర్వాదం ప్రజల అందరికీ ఉండాలని కోరుకున్నారు.

# అప్పన్న మరియు పైడితలమ్మ హుండీ లెక్కింపు

## 61 లక్షల 90వేల ఆదాయం



సింహాచలం (విజయభాను న్యూస్) : శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామి వారి ఆల యంలో హుండీ ల లెక్కింపు కార్యక్రమం బుధవారం నాడు ఆలయ ఈ ఓ వి ఎం వి సూర్యకల ఆధ్వర్యంలో చేపట్టారు భక్తులు స్వామికి 18 రోజులకు గాను నగదు రూపంలో 61 లక్షల 99 వేల 143 రూపా యలు సమర్పించ గా బంగారం 0.041.500గ్రాములు వెండి 7 కేజీ ల 115 గ్రాములు కొండ ద్రి గువ పైడితల్లి అమ్మవారి ఆలయంలో 5 నెలలకు గాను 4 లక్షల 44 వేలు 885 రూ పలు దేశాలకు చెందిన కరెన్సీ సమర్పించారు ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ అధికారులు స్వచ్ఛంద సేవ సభ్యులు ట్రస్టు బోర్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**పుదుచ్చేరి స్లామ్ నివారణ బోర్డ్ ద్వారా లబ్ధి దారులకు గృహ నిర్మాణ లోన్ నిమిత్తం మొదటి దశ నిర్మాణం లో ఉన్న 44 మందికి ఒక్కరికి 1,20,000/- రూపాయలు, రెండ దశ నిర్మాణం లో ఉన్న 8 మందికి ఒక్కరికి 1,60,000/-, మూడవ దశ నిర్మాణం లో వున్న 8 మందికి ఒక్కరికి 1,90,000/- రూపాయలు లబ్దిదారుల బ్యాంక్ అకౌంట్ లో జమ అయ్యావి అని, మొత్తం 80, 80, 000 రూపాయలు విడుదల అయ్యావి అని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తెలియజేశారు.**

# రిటర్నింగ్ వాల్ కట్టి

# పరిష్కారం చూపాలి

భీమునిపట్నం(విజయభాను న్యూస్): జీ వి ఎం సీ భీమిలి జోన్ 2 వార్డ్ పరిధిలో ఉన్న సత్యనారాయణ స్వామి కొండ దిగువ భాగం గోడ కూలడంతో రిటర్నింగ్ వాల్ కట్టి శాశ్వత పరిష్కారం చూపాలనీ జివిఎంసి 78 వ వార్డు కార్పోరేటర్ డాక్టర్ గంగారావు ఆధ్వర్యంలో సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ గంగారావు మాట్లాడుతూ గతంలో కూడా ఈ గోడకూలి తంగేటి తాతయ్యలు అనే దివ్యాంగుడు మరణించాడని, ఒక చిన్న పాప పడి గాయాలపాలైనట్లు తెలిపారు. ఇటువంటి ప్రమా దాలు ఎన్ని జరుగుతున్న జీవీఎంసీ వారు శాశ్వత పరిష్కారం చూపడం లేదని ఆవేదనవ్యక్తంచేశారు. రిటర్నింగ్ వాల్ కట్టి శాశ్వత పరిష్కారం మార్గం చూపాలని జీవీఎంసీ అధికారులను ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా గతంలో ఈ గోడ కొట్టడం వల్ల ప్రమాదంలో మరణించిన తంగేటి తాతయ్యకు జివిఎంసి వారు నష్ట పరిహారం చెల్లించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని సిపిఎం పార్టీ గా డిమాండ్ చేస్తున్నామనీ చెప్పారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ భీమిలి మండల కార్యదర్శి రవ్వ నర్సింగరావు, సిపిఎం పార్టీ మండల అధ్యక్షులు ఎస్ అప్పలనాయుడు పాల్గొన్నారు.

# దళితులపై దాడులను ఖండించాలి

## - గోటివాడ సామ్రాట్ కుమార్



సబ్బవరం (విజయభాను న్యూస్) : అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం, లింగరాజు పాలెం గ్రామం లో దళిత యువకులు చింతాడ కార్తీక్, ప్రసాద్ అనే దళిత యువకుల పై దాడి చేసి, గాయపరచి, కులం పేరుతో దూసించిన అగ్ర వర్ణ కులోన్మాదులకు కఠిన శిక్ష పడేలా చేయాలని ఎంఆర్ పిఎస్ పెందుర్తి నియోజక వర్గ ఇంచార్జి గోటివాడ సామ్రాట్ కుమార్ డిమాండ్ చేశారు.అనకాపల్లి ఎస్పి సమక్షంలో నిందితులకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి భవిష్యత్ లో ఇటువంటి సంఘటనలు జరగకుండా చూడాలని ఈ సందర్భంగా పోలీస్ వారిని కోరడం జరిగింది.

# దాబుగుడ గ్రామంలో మంచినీరు సదుపాయం కల్పించాలి సిపిఎం డిమాండ్



అరకులోయ (విజయభాను న్యూస్) : మండలం లోని మాదల పంచాయతీ దాబుగుడ గ్రామంలో సిపిఎం పార్టీ నాయకులు బుధవారం పర్యటించి గ్రామంలో గల సమస్యలను అడిగి తెలుసుకున్నారు గ్రామ పెద్దలు మహిళలు ప్రధానమైన సమస్యలను సిపిఎం నాయకులకు తెలియపరిచారు తెలుసుకున్న గిరిజన సంఘం నాయకులు గ్రామంలో గల జనాభా కుటుంబీకులను అడిగారు గ్రామములో 50కుటుంబాలు 200 పైగా జనాభా నివాసం ఉంటున్నామని వివరించారు సమస్యలు అడిగి తెలుసుకున్న సిపిఎం పార్టీ పంచాయతీ కార్యదర్శి కుమ్మిడీ రమేష్ కనీసం మంచినీరు లేకుండా తీవ్రంగా ఇబ్బంది పడుతున్న గడ్డ నీరు ఉపయోగించడం జరుగుతున

గడ్డ ఎండాకాలం వస్తే ఇంకి పోతుండ దంతో త్రాగడానికి మంచి నీరు లేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నాగతంలో ఎమ్మెల్యే దృష్టికి పంచాయతీ ప్రజాప్రతినిధులకు తెలియజే సిన ఇప్పటివరకు మంచినీరు సదుపాయం కల్పించకపోవడం చాలా విచారకరం అన్నారు కలుషితమైన నీరు త్రాగుతూ అనారోగ్యంతో గురి అవుతున్నా సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు ఇప్పటికైనా సరే ప్రభుత్వ అధికారులు స్పందించి మంచి నీరు సదుపాయం కల్పించాలని సిపిఎం పార్టీ పంచాయతీ కార్యదర్శి కుమిడి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నా మన్నారు ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు ఎస్ ప్రసాద్ కళ్యాణ్ అప్పలరాజు

గ్రామస్తుల పి సింహాద్రి ఎస్ మోహన్ ఎస్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### భాషా నైపుణ్యాలపైనే దృష్టి

ఈ మధ్య ఒక వీడియో వైరలయింది. అందులో ఆరేండ్ల వయస్సు పాప తన వయస్సు వారికి, ఇతర పాఠశాల విద్యార్థులకు ఆన్‌లైన్ పాఠాలు ఒకటి తరువాత ఒకటి సబ్జెక్టులు గుప్పిస్తుంటే ఎంత కష్టంగా ఉందో ప్రధాని నరేంద్ర మోదీని ఉద్దేశించి చక్కగా వివరించింది. నిజానికి ఆమె ముద్దు మాటల్లో మన విద్యావ్యవస్థలో ఉన్న లోపాలు, చేయవలసిన మార్పులు తెలుస్తున్నాయి.

భాష నేర్చుకోవటం, సాంకేతిక అంశాలు నేర్చుకోవటం కంటే భిన్నంగా ఉంటుంది. దానికి హృదయ స్పందన అవసరమవుతుంది. ఇది పాఠశాల స్థాయిలోనే ఎదుగుతున్న వయస్సు వారికి అబ్బుతుంది. 14 సంవత్సరాల తర్వాత భాషలు నేర్చుకోవటం కష్టమవుతుందని పరిశోధనలు నిరూపించాయి.

మన దేశం ఒకే భాషా సంస్కృతుల వ్యవస్థ కాదు. శతాబ్దాల తరబడి వివిధ రాజ్యాలుగా ఉండి, వివిధ భాషలు, సంస్కృతులు, విదేశీ దండయాత్రల ఫలితంగా వివిధ మతాలు ఏర్పడిన వైవిధ్యభరిత ఉపఖండం. ఇంగ్లీషు ద్వారా బోధన మొదలైన తరువాత 1947 దాకా రాజకీయ కారణాలతో ప్రాంతీయ భాషలను కొంతవరకు నిర్లక్ష్యం చేయటం జరిగింది. అయితే విద్య అందరికీ అందించటంలో విఫలమైన (స్వాతంత్ర్యానంతరం కూడా) ప్రభుత్వాల వల్ల ఈ భాషలకు మేలు జరిగి, ఇంకా వాడుక భాషలుగానే ఉన్నాయి. కానీ ఈ వైవిధ్యాన్ని అర్థం చేసుకోని విద్యావేత్తల వల్ల సమాజంలో చాలా ప్రతికూలతలు, వైరుధ్యాలు పెరిగాయి. భాషల ఔన్నత్యంపై అవగాహన ఉన్న విద్యావేత్తలు ఈ డబ్బు ఏండ్లుగా మొత్తుకుంటున్నా భాషా బోధన మెరుగుపడలేదు, భాషా విధానాన్ని సరిగా రూపొందించలేదు. ఈ వైఫల్యం వ్యాసం మొదట్లో చెప్పిన పాప వీడియోలో తేటతెల్లమైంది. నిజానికి కొవిడ్ మహమ్మారి చాలా విషయాల్లో మన కళ్ళు తెరిపించింది. ఈ ఏడాది కాలం ఆన్‌లైన్ టీచింగ్‌తో మనం పాఠశాల విద్యార్థులను ఎలా తీర్చిదిద్దగలిగి ఉండవచ్చో విశ్లేషిద్దాం!

మన దేశంలో ప్రతి విద్యార్థి ఎదుర్కొనే సమస్య భాషా నైపుణ్యాలు. ప్రపంచ భాష అయిన ఇంగ్లీషు తప్పనిసరిగా నేర్చుకోవలసినదే. దానికి తోడు దేశ భాష నేర్చుకోవాలి. అయితే దేశంలో చాలామందికి ఎందుకూ పనికిరాని హిందీని రాష్ట్ర భాషగా నిర్ణయించటం వల్ల విద్యావ్యవస్థ మీదే కాక చిన్నపిల్లల వ్యక్తిత్వ వికాసం మీద కూడా దెబ్బ పడింది. దాని బదులు సంస్కృతం, ఉర్దూ భాషలను రాష్ట్ర భాషలుగా గుర్తించి వాటిలో ఒకటి, ఇంగ్లీషు, మాతృభాషలను త్రిభాషా సూత్రంలో చేర్చి ఉంటే ఇంత గందరగోళ పరిస్థితి ఉండేది కాదు. ఎందుకంటే ఉర్దూ మాతృభాష అయినవారు మూడో భాషను ఎన్నుకోవచ్చు. అది పర్షియన్ గానీ, అరెబిక్ గానీ అవ్వచ్చు. ఇతర భారతీయ భాషలన్నీ సంస్కృతం నుంచి పుట్టినవే గనుక వారికీ సులభమయ్యేది. పైగా పాఠశాల స్థాయిలో సంస్కృతం నేర్చుకోవడం వల్ల ముఖ్యమైన లాభాలు రెండున్నాయి. ఒకటి సంస్కృత భాష నేర్పినప్పుడు కూడా పిల్లల వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడే అంశాలే ఉంటాయి.

ఉదాహరణకు పంచతంత్ర కథలలో నీతి, నిజాయితీ, త్యాగం, మంచితనం, ధైర్యం, సమాజ స్పృహ ఉంటాయి. మోసం, అసత్య ప్రవర్తన, చెడు మొదలైన వాటిని ఎట్లా రూపుమాపాలి వంటి అంశాలు ఉంటాయి. వీటిని చదువడం వల్ల పిల్లల వ్యక్తిత్వం అలవోకగా ఎదుగుతుంది. మంచీ-చెడూ, ధర్మం-అధర్మం, నీతి-అవినీతి మధ్యనున్న వ్యత్యాసం అర్థం చేసుకోవటమే కాక మంచి వ్యక్తులుగా వారిని రూపుదిద్దుకునేట్టు చేస్తాయి ఈ కథలు. ఇంకా సుభాషితాలు ఒక్కో పద్యం ఒక్కో రత్నం. అయితే వీటిని పాఠశాల స్థాయిలో చెప్పాలంటే భాషా నైపుణ్యాల బోధన మీద కూడా దృష్టి ఉండాలి. ఇది జరిగితే పిల్లలు తమ సంస్కృతిని అవగాహన చేసుకుంటారు. ఇంగ్లీష్ మీడియంలోనే చదువుకున్న తమిళ, మలయాళ విద్యార్థులకు, తెలుగు విద్యార్థులకు ఉండే వ్యత్యాసం చూస్తే ఈ విష యం అర్థమవుతుంది.

## విశాఖలోని కొండవాలు ప్రాంతాలపై కేంద్రం దృష్టి సారించాలి

- కేంద్రం నిధులతో రాష్ట్ర ప్రభుత్వం పథకాలు అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం పథకాలు అని ప్రచారం చేస్తున్నారు.
- కేంద్ర ఓడరేవుల శాఖ మంత్రి సర్బానందా సోనోవాల్ ను కలిసిన గంకల కవిత అప్పారావు



విశాఖసిటీ (విజయభాను): గరీబ్ కల్యాణ్ సమ్మేళన్ కార్యక్రమం నిమ్మిత్తం నగరానికి విచ్చేసిన కేంద్ర ఓడరేవుల శాఖ మంత్రి సర్బానందా సోనోవాల్ ను విశాఖ నగర 48వ వార్డ్ కార్పొరేటర్,జీవీఎంసీ బీజేపీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు మర్యాదపూర్వకంగా కలుసుకుని ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా నగరంలో గల కొండవాలు ప్రాంతంపు సమస్యలు పై కేంద్ర మంత్రికి గంకల వివరించారు.కేంద్రం నిధులతో రాష్ట్ర ప్రభుత్వం పథకాలు అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం పథకాలు అని చెప్పుకొస్తున్నారని అన్నారు.ఈ సందర్భంగా ప్రపంచదేశాల్లో భారత్ దేశాన్ని ఉన్నతస్థానంలో నిలిపేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అందిస్తున్న పాలనకు ప్రజలు గర్వించాలని కేంద్ర ఓడరేవుల శాఖ మంత్రి శర్బానంద్ సోనేవాల్ అన్నారు.కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ ఎనిమిదేళ్ల పాలనలో కేంద్ర ప్రభుత్వం అందించిన 13 పథకాల లబ్ధిదారులతో గరీబ్ కల్యాణ్ సమ్మేళన్ కార్యక్రమం ఏర్పాటుతో ప్రజలకు కేంద్రం విధివిధానలు తెలుస్తాయి అన్నారు.ఈ సందర్భంగా ప్రజా సమస్యలపై గంకల కృషిని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉతరాంధ్ర ఎమ్ ఎల్ సి పి.వి.ఎల్.ఎన్ మాధవ్,మాజీ శాసన సభ్యులు విష్ణు కుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ వారికీ వినూత్న శిక్ష

- ట్రాఫిక్ సిగ్నల్స్ కూడలి వద్ద చెడు వ్యసనాలు వేయొద్దంటూ సామాజిక సేవలు




విశాఖపట్నం సిటీ (విజయభాను న్యూస్): విశాఖపట్నం సిటీ పోలీస్ కమీషనర్ సిహెచ్. శ్రీకాంత్ (ఐపీఎస్) ఉత్తర్వులు మేరకు ట్రాఫిక్ విభాగం అధికారులచే సిటీలో పలు ప్రాంతాలలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించడ ద్వారా, డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుపడిన పలువురు యువతను కోర్టులో హాజరుపరిచిన తదుపరి న్యాయస్థానం వారు డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన 33 మందికి శిక్ష విధిస్తూ, జరిమానాకు బదులుగా ముఖ్య కూడలిల వద్ద మూడు గంటల పాటూ డ్రంక్ అండ్ డ్రైవ్ వలన కలిగే చెడు ప్రభావాలను ప్రచారం చేస్తూ సామాజిక సేవ చేయవలెనని ఆదేశించింది. కోర్టు ఆదేశాలకు అనుగుణంగా సదరు వ్యక్తులతో నగరంలోని పలు ప్రాంతాలలో డ్రంక్ అండ్ డ్రైవ్ వలన కలిగే చెడు ప్రభావాలను పలు ప్లకార్డులు ద్వారా ప్రదర్శిస్తూ సామాజిక సేవ చేయించుట జరిగినది, ట్రాఫిక్ పోలీసు వారు సదరు వ్యక్తులకు మరియు వారి తల్లదండ్రులకు కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగినది.

## కవి సమయం

### 'మహిమలు'

చతుర్ధశ భువన భారాన్ని
లోకహితం కొరకు మోయు ఆదిశేషుడు
ఆదిశేషుడను అవలీలగా
మూపున వహించు ఆది కూర్మమూర్తి
సముద్రమున కృంగిన భూమాతను
కోరలతో పైకెత్తి లోక హితం
గావించిన శ్రీ మహా విష్ణువు
లోక కంటకులను సంహరించి
దుష్టశిక్షణ, శిష్ట రక్షణ, సాధుజన సంరక్షణ
దశావతారాల రూపంలో గావించిన శ్రీహరి
మహాత్ముల మహిమలు అనంతం

... కవిత రచన
సి.ప్రతాప్

## పంచాంగం

మాసం : జ్యేష్ఠ; తిథి : తదియ రా.9.11; ఆర్ద్ర ప.1.48; తె.వ.3.04ల 4.51.

గురువారం 02-06-2022

a **మేషం** : సాంస్కృతిక, సేవా కార్యక్రమాల్లో చురుకుగా వ్యవహరిస్తారు. పెద్దల ఆరోగ్య, ఆహార విషయాల్లో మెళకువ అవసరం. మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది.

b **వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయం లోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహ మార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది.

c **మిథునం** : ఎల్ఐసి, పోస్టల్ ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు టార్గెట్‌లను అధిగమిస్తారు. ఉపాధ్యాయులకు, రిప్రజెం టేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం.

d **కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదా పడతాయి. ఉద్యోగస్తులకు అధికారులతో అప్రమత్తత అవసరం. విద్యార్థులకు మిత్రబృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కారమవుతాయి. అంతగా పరిచయం లేని వ్యక్తులకు దూరంగా ఉండటం మంచిది.

e **సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది.

f **కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవదర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులు ఓర్పు, నేర్పుతో విజయాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహించటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బందులు తలెత్తుతాయి.

g **తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కుకుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్యవేక్షణ ముఖ్యం.

h **వృశ్చికం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. కొంతమంది మీ నుంచి ధనం లేక ఇతర్రతా సహాయం ఆర్థిస్తారు. ముఖ్యుల రాకపోకలు అధికం అవుతాయి.

i **ధనుస్సు** : వృత్తి వ్యాపారులకు అన్నివిధాలా అనుకూలం. కీలకమైన సమస్యలు పరిష్కారం కావటంతో మీలో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది. కుటుంబీకుల కోరికలు తీరుస్తారు. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చల్లో మీ అభిప్రాయాలకు ఆమోదం లభిస్తుంది. ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు.

j **మకరం** : ఒక కార్యం నిమిత్తం ప్రయాణం చేస్తారు. పత్రికా సంస్థలలోని వారికి ఊహించని సమస్య లెదురవుతాయి. దంపతుల మధ్య చిన్న చిన్న కలహాలు, చికాకులు తప్పవు. కోర్టు వ్యవహారాల్లో కొంత పురోగతి కనిపిస్తుంది. డాక్టర్లు అరుదైన చికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. సభలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొంటారు.

k **కుంభం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావ లసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి.

L **మీనం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయం లోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి.

## ర్యాలి క్షేత్రానికి అందుకే ఆ పేరు వచ్చిందట!



శ్రీమహావిష్ణువు లోక కల్యాణం కోసం ధరించిన రూపాలలో జగన్మోహిని రూపం ఒకటి. దేవతల నుంచి అమృతాన్ని దక్కించుకోవడానికి అసురులు ప్రయత్నిస్తూ వుండగా, వాళ్లకి అమృత భాండం చిక్కకుండా చేయడం కోసం స్వామి జగన్మోహిని రూపాన్ని ధరించాడు. అలా స్వామి తాను అనుకున్న కార్యాన్ని పూర్తిచేసిన తరువాత, పరమశివుడి కంటపడతాడు. జగన్మోహిని సౌందర్య విశేషం సదాశివుడిని ఆశ్చర్యచకితుడిని చేస్తుంది. విష్ణు మాయ కారణంగా ఆకర్షితుడైన శివుడు .. జగన్మోహినిని అనుసరి స్తాడు. ఆయన వెంబడిస్తుండటం గమనించిన జగన్మోహిని తన నడక వేగాన్ని పెంచుతుంది. అలా హడావిడిగా ఆమె వెళుతూ వుండగా ఆమె తలలో తురుముకున్న పుష్పం ఒకటి 'రాలి' పడిపోతుంది. లోక కల్యాణం కోసం వచ్చిన జగన్మోహిని తలలోని పుష్పం 'రాలి' పడిన ప్రదేశం కనుక, ఈ ప్రదేశానికి 'ర్యాలి' అనే పేరు వచ్చిందననేది ఒక కథగా చెబుతారు. ఒకే మూలమూర్తికి ముందు భాగంలో కేశవస్వామి దర్శనమిస్తూ ఉండగా, వెనుక భాగంలో జగన్మోహిని రూపం కనిపిస్తుంది. తూర్పుగోదావరి జిల్లాలోని ఆత్రేయపురం మండలం పరిధిలో ఈ క్షేత్రం అలరారుతోంది. అత్యంత ప్రాచీనమైన ఈ క్షేత్రాన్ని దర్శించడం వలన, విశేషమైన ఫలితాలు కలుగుతాయని భక్తులు విశ్వసిస్తుంటారు.

## చెన్నకేశవస్వామి మహిమ!



శ్రీమహావిష్ణువు .. శ్రీచెన్నకేశవస్వామిగా ఆవిర్భవించిన క్షేత్రాలలో ఒకటిగా 'ఉల్లిపాలెం' కనిపిస్తుంది. కృష్ణా నది పరివాహక ప్రాంతంలోని మహిమాన్వితమైన క్షేత్రాలలో ఇది ఒకటిగా వెలుగొందుతోంది. 'నగరం' మండలంలోని ఈ క్షేత్రంలో శ్రీ భూ నీలాదేవి సమేత చెన్నకేశవస్వామి పూజాభిషేకాలు అందుకుంటూ వస్తున్నాడు. ఇక్కడ స్వామి కొలువుదీరడం వెనుకనే ఆయన మహిమ ఎంతటిదో తెలుస్తుంది. పూర్వం ఇక్కడి గ్రామంలోని జమీందారుకి కలలో స్వామివారు కనిపించి తన జాడ తెలియజేసి, తనని ఈ గ్రామంలో ప్రతిష్ఠించి పూజించమని చెప్పాడట. అయితే ఇది సాధారణమైన కలే అనుకుని ఆయన తన దైనందిన కార్యక్రమాల్లో నిమగ్నమై వున్నాడు. దాంతో మరుసటి రోజు రాత్రి ఆయనకి స్వామి మళ్లీ స్వప్నంలో కనిపించడమే కాకుండా, తాను చెప్పిన విషయాన్ని మరోమారు గుర్తుచేశాడట. అంతేకాకుండా వెంటనే తన మూర్తిని ఆ గ్రామానికి తరలించమంటూ తట్టి లేపాడట. అప్పుడు ఆయన ఆ పనికి పూనుకుని 'అల్లపర్రు'లోని స్వామివారి ప్రతిమను 'ఉల్లిపాలెం' చేర్చారట. అలా స్వామి తమ గ్రామానికి కోరి వచ్చాడు కనుక, ఇక్కడి ప్రజలంతా స్వామిని తమ ఇష్టదైవంగా భావిస్తుంటారు. అనునిత్యం ఆ స్వామిని కొలుస్తూ తరిస్తుంటారు.

# సచివాలయంలో రికార్డులు పరిశీలించిన సీఈవో

- ప్రజలు పూర్తిస్థాయిలో సచివాలయ సేవలు వినియోగించుకోవాలి
- జడ్పి సీఈవో విజయకుమార్



దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజలకు అందుబాటులో ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయాల సేవలు వినియోగించుకోవాలని జిల్లా పరిషత్ సీఈవో ఎం. విజయకుమార్ కోరారు. మండల కేంద్రం దేవరాపల్లి సచివాలయం - 1, 2, కార్యాలయాలను బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. సచివాలయ రికార్డులు పరిశీలన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామ పంచాయతీలో సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసిందని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా మండల కేంద్రాలకు వెళ్లే పని లేకుండా అన్ని సౌకర్యాలు సచివాలయంలో కల్పించడం జరిగిందని, ప్రజలు దీన్ని వినియోగించుకోవాలని, ఎటువంటి పని ఉన్న మీసేవ కేంద్రాలకు వెళ్లే పని లేదని,దీనివలన ప్రజలు ఆర్థికంగా నష్టపోతారని తెలిపారు. సచివాలయంలో ఇంతవరకు వచ్చిన సమస్యలు ఎంతవరకు పరిష్కారమ య్యాయి అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సచి వాలయంలో వచ్చే ప్రతి దరఖాస్తు వెంటనే పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. చెత్త సంపద కేంద్రాలను పూర్తిస్థాయిలో పనిచేసేటట్లు చర్యలు తీసుకోవడం జరుగుతుందని దీనికి సంబంధించి జిల్లా పంచాయతీ శాఖ నుంచి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దీంతోపాటు గ్రామాల్లో ప్రతి ఇంటి నుంచి, తడి చెత్త, పొడి చెత్త, ఇచ్చే విధంగా అందరికీ దీనిపై అవగాహన కల్పించాలని సిబ్బందిని సూచించారు. 2021,22 ఆర్థిక సంవత్సరానికి ,488 పనులను జిల్లా పరిషత్ నుంచి, 12, కోట్ల రూపాయలను నిధులు మంజూరు చేసినట్లు పనులు కూడా ప్రారంభించినట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

ఈయన వెంట ఎంపీడీవో సిహెచ్ సుబ్బలక్ష్మి ,వి ఆర్ ఓ లు బి. నాగేశ్వరావు, నూకరాజు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ పైడితల్లమ్మ అమ్మవారి పండగ మహోత్సవం సందర్భంగా కార్పొరేటర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం





సింహాచలం, (విజయభాను న్యూస్) : శ్రీ శ్రీ శ్రీ పైడితల్లమ్మ అమ్మవారి పండగ మహోత్సవం సందర్భంగా లికార్పొరేటర్ కప్‌లి క్రికెట్ టోర్నమెంట్ ని ప్రారంభించిన భీమిలి మాజీ ఎమ్మెల్యే కర్రి సీతారాం విశాఖ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ 98 వార్డ్ కార్పొరేటర్ పి.వి.నరసింహం ఈ క్రికెట్ టోర్నమెంట్ లో మొత్తం 40 టీములు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో 98 వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పంచదార్ల శ్రీనివాస్, అడవివరం కోపరేటివ్ సొసైటీ డైరెక్టర్ రాజనాల సత్తిబాబు, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి సతివాడ శంకర్ రావు, ఉపాధ్యక్షులు పట్నాల ధర్మరాజు, సిరిపురపు సురేష్, ప్రధాన కార్యదర్శి భోగవరపు పైడిరాజు, లండ శ్రీనివాస్, కోశాధికారి లండ రాంబాబు బీసీ సెల్ అధ్యక్షుడు వెంకటరమణ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నిమ్మకాయల నూకరాజు టీ నరసింహ మూర్తి రాజు మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు యువత తదితరులు పాల్గొన్నారు.

# యాచకులకు భోజన పేకెట్లు పంపిణీ



గాజువాక (విజయభాను న్యూస్ ): 59వ వార్డు టి ఎన్ టి యు సి ప్రెసిడెంట్ ఊరు కుటి మహేష్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం తెల్లవారుజామున యారాడ బీచ్ లో స్వచ్ఛభారత్ మిత్ర బృందంతో కార్యక్రమం చేసి అనంతరం గాజువాక నుంచి సిండియా వరకు యాచకులకు మధ్యాహ్నం భోజనం పెట్టడం జరిగినది. ఈ సందర్భంగా ఉరుకూటి మహేష్ యాదవ్ మాట్లాడుతూ సమాజ సేవలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని అప్పుడే మనశాంతి తో పాటు సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టి ఎన్ టి యు సి ప్రతినిధులు, స్వచ్ఛ భారత్ మిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు.

# బాలలకు చిత్రలేఖన పోటీలు




ములగాడ (విజయభాను న్యూస్ ): పశ్చిమ నియోకవర్గం మల్కాపురం ప్రకాష్ నగర్ శాఖా గ్రంథాలయంలో పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం చిత్రలేఖన పోటీలను, చేతులపై చిత్రాలను వేసే పోటీని నిర్వహించారు. పోటీలను ప్రముఖ కవి కె. సత్తిరాజు ప్రారంభించారు.

ఈ పోటీలలో పాల్గొన్న వారికి, విజేతలకు పర్యావరణ దినోత్సవం నాడు బహుమతులను అందజేస్తారు.

ఈ పోటీలకు న్యాయ న్యాయనిర్ణేతలుగా ప్రముఖ కార్మిక నాయకులు, రచయిత బి. సత్యానందం జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, యువజన నాయకులు షగుఫ్తా అజ్మీ, శ్వేత రాజ్, వై. హైమవతీశ్వరి వ్యవహరించారు.

అనంతరం వివిధ దేశ నాయకుల గురించి, ప్రభుత్వ రంగ సంస్థల గురించి బి. సత్యానందం బాలలకు వివరించారు. పరిశ్రమలు ఆధునిక దేవాలయాలనీ, వాటిని కాలుష్యం లేకుండా ప్రభుత్వ రంగంలో నిర్మించి అనేక మందికి ఉపాధి కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ

ప్రముఖ దినోత్సవాలను గురించి వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు.

ప్రముఖ దినోత్సవాలపై క్విజ్ ను నిర్వహించారు. అంతా దేశభక్తి గీతాలను ఆలపించారు.

# అరకులోయలో సందర్శించిన సుప్రీంకోర్టు న్యాయమూర్తి





అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ (విజయ భాను న్యూస్): పర్యాటక కేంద్రమైన అరకులోయలో బుధవారం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఉదయ్ ఉమేష్ లలిత్ తో పాటు రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మరో న్యాయమూర్తి దండలు సర్పంచి అరకులోయ ట్రైబల్ మ్యూజియం గిరి గ్రామదర్శిని లో సందర్శించి గిరిజన సాంప్రదాయ వివాహ వేడుకలను తిలకించారు అనంతరం గిరిజనుల సాంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్నటువంటి వ్యవసాయ భూమి సంరక్షణ అటువంటి పర్యావరణ పరిరక్షణ మొక్కలు నాటే కార్యక్రమం వ్వంటి అంశములపై అవగాహన పరిచారు.

అనంతరం అరకులోయలో మధ్యాహ్న భోజనం తర్వాత విశాఖపట్నం వెళ్ళు ట్రైన్ కు విను పయనం అయ్యారు ఈ క్రమంలో విశాఖ జిల్లా అర్జునరావు అల్లూరి జిల్లా కలెక్టర్ ప్రభుత్వ శాఖల అధికారులు స్థానిక మండల తాసిల్దార్ అడప. వేణుగోపాల్. తో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# సంగి వలస ఎన్ఆర్ఐ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్

## పదవ వార్షికోత్సవం సందర్భంగా ఉచిత వైద్యం

### ఎల్లా ప్రగడ సుబ్బారావు ఆడిటోరియం ప్రారంభం




భీమునిపట్నం (విజయభాను న్యూస్) : జీవిఎంసీ భీమిలీ జోన్ రెండవ వార్డ్ సంగి వలస ఎన్ ఆర్ ఐ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ను ప్రారంభించి 10 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా జూన్ 1 నుంచి ఉచిత వైద్యం అందించనున్నట్లు ఎఎన్ఐఎస్ డైరెక్టర్ జి. వెంకటరత్నం చెప్పారు. బుధవారం ఎఎన్ హెచ్ లో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 ఏళ్ళ క్రితం ఒక్క ఆసుపత్రి మాత్రమే ఉండేదనీ పల్లెటూరి ప్రజలకు సేవలు అందించి చాలా మంచి పేరు సంపాదించుకుందనీ చెప్పారు. మా ఆసుపత్రిలో 22 ప్రత్యేక విభాగాలు ,8 సూపర్ స్పెషాలిటీ విభాగాలు,920 పడకలు,30 పడకల అత్యవసర వైద్య విభాగం,70 పడకల వివిధ స్పెషాలిటీ ఐసియు లు ఉన్నాయనీ చెప్పారు. అత్యంత ఆధునీకరమచన 16 ఆపరేషన్ థియేటర్ లలో కార్పొరేట్ వైద్యాన్ని పేద ప్రజలకు అందించడమే మా ధ్యేయమనీ అన్నారు. అంతేకాకుండా 250 మంది స్పెషాలిటీ డాక్టర్లు,180 మంది పిజి విద్యార్థులు,150 మంది హౌస్ సర్జన్లు,750 మంది ఎంబిబిఎస్ విద్యార్థులు ఉన్నారనీ చెప్పారు.ఇక్కడ కళాశాలలో చదివినవారు ఎందరో విదేశాల్లో పని చేస్తున్నారనీ చెప్పారు. ఈ ఆసుపత్రి ప్రతీ ఏడాది అభివృద్ధి చెందుతుందనీ,ఇక్కడ మెడికల్ కళాశాలలో మేమిస్తున్న రాయితీ ఇంకా ఎక్కడ లేదనీ తెలిపారు. జూన్ 1నుంచి ఈ మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న వారి సహకారం వైద్యం మొత్తం ఉచితంగా అందిస్తామనీ తెలిపారు. అంత ేకాకుండా ఎల్లాప్రగడ సుబ్బారావు ఆడిటోరియం కూడా ప్రారంభించినట్లు తెలిపారు. ప్రజలు చాలా ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారనీ చెప్పారు. కరోనా సమయంలో డాక్టర్లు చాలా కష్టపడి పనిచేసినట్లు చెప్పారు. వైద్యం ప్రజల ముంగిటకు తీసుకునివస్తున్నామనీ,అంతేకాక మెడికల్ మంది క్యాంపు లు నిర్వహిస్తున్నట్లు అన్నారు. రోగులు ఎక్కువ సేపు ఉండకండా తొందరగా సేవలు అందించడంలో ఎఎన్ హెచ్ ముందు ఉంటుందనీ తెలిపారు.

విజయనగరం ,శ్రీకాకుళం,విశాఖపట్నం,ఒరిస్సా ప్రజలకు కూడా సేవలు అందుతున్నాయనీ తెలిపారు. సుమారు 30 రోజులు పాటు ఉచితంగా ఎఎన్ హెచ్ లో సేవలు అందుతాయని, అదేవిధంగా మెడిసిన్ లో 40% తగ్గించనున్నట్లు చెప్పారు.

బస్ స్టాప్ నుంచి రోగుల సౌకర్యార్థం వ్యాను తిప్పడం జరుగు తుందనీ, ప్రజలు ఎఎన్ హెచ్ సేవలు వినియోగించు కోవాలనీ అన్నారు. ప్రతీ ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఆర్ ఐ ఎంఎస్ ప్రిన్సిపాల్ రాధామాధవ్ త్రిపాఠి, ఎఎన్ హెచ్ మెడికల్ సూపరింటెండెంట్ ఎ. కృష్ణమూర్తి,ఎఎన్ హెచ్ డిప్యూటి మెడికల్ సూపరింటెండెంట్ బి.వి సుజాత తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ముత్యాల రాజేష్



అనకాపల్లి విజయభాను : ...కసింకోట మండలం నూతనగుంట పాలెం గ్రామంలో కింగ్ ఐడియల్ స్కూల్ పక్క గ్రౌండ్లో ఫ్రెండ్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో 12వ వార్షికోత్సవం పురస్కరించుకొని ఎం.వి.ఆర్ ప్రీమియర్ లీగ్ జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ను నిర్వహించారు. ఈ టోర్నమెంట్ కు ముఖ్య అతిథిగా ముత్యాల గార్మెంట్స్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత ముత్యాల వెంకటేశ్వర్ రావు తనయుడు ముత్యాల రాజేష్ విచ్చేశారు. ఆయనకు టోర్నమెంట్ నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. ముత్యాల రాజేష్ చేతుల మీదుగా క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించారు. అనంతరం ఇరు జట్లు క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రికెట్ మ్యాచ్ ప్రారంభం చేశారు. రాజేష్ మాట్లాడుతూ యువకులు పక్కత్రోవ పట్టకుండా ఉండడానికి ఈ వేసవి కాలం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. క్రీడలు గ్రామీణ స్థాయి నుండి ప్రపంచ దేశాల స్థాయికి ఎదగటానికి మా తండ్రి గారైన ముత్యాల వెంకటేశ్వరరావు సాయి సహకారాలు ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ఇలాంటి క్రీడలను ఎం.వి.ఆర్ ప్రీమియర్ లీగ్ జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ పేరు మీద నిర్వహించిన నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ ఇరవై రోజుల పాటు జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో

ఫ్రెన్స్ అసోసియేషన్ సభ్యులు, ఎం వి ఆర్ యువసేన సభ్యులు శెట్టి ప్రతాప్ ,శివాజీ నాయుడు, సాయి నాయుడు,నవ కుమార్ ,వేగి వెంకట్ రావు ,గణపతి ,ఉదయ్ మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

### 10 లక్షలు విలువచేసే 556 కేజీల గంజాయి పట్టివేత

దేవరాపల్లి, (విజయభాను న్యూస్) మండల కేంద్రం సమీపంలో బుధవారం మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో జీనపాడు ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద బొల్లోరా వాహనంలో 10 లక్షలు విలువచేసే 556 కేజీల గంజాయి తరలిస్తుండగా ఎస్ ఐ, పి, సింహాచలం తన సిబ్బందితో దాడి చేసి పట్టుకున్నారు. ఎస్సై కి వచ్చిన ముందస్తు సమాచారం మేరకు తన సిబ్బందితో ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద కాపు కాశారు. బొలెరో వాహనం వస్తుండటంతో అనుమానంతో వాటిని ఆపి వాహనం పరిశీలన చేయగా గంజాయి ప్యాకింగ్ తో ఉండడంతో వెంటనే స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.

# ఘనంగా రాష్ట్ర టీడీపీ కార్యదర్శి గంటా నూకరాజు పుట్టినరోజు వేడుకలు





భీమునిపట్నం (విజయభాను న్యూస్) : నిత్యం ప్రజలమధ్య ఉంటూ, ప్రజాసేవే పరమావధిగా భావించి, రాజకీయ అజాతశత్రువుగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ముద్రవేసుకున్న వ్యక్తి గంటా నూకరాజు అని భీమిలి జోన్ 2వ వార్డు కార్పొరేటర్ గాడు చిన్నికుమారి లక్ష్మి అన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, గంటా నూకరాజు 52వ జన్మదినోత్సవం పురస్కరించుకొని స్థానిక టి డి పి కార్యాలయంలో 3వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి గాడు చిన్నికుమారి లక్ష్మి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ముందుగా నాయకులు కార్యకర్తల సమక్షంలో భీమిలి గ్రామదేవత శ్రీ నూకాలమ్మ అమ్మవారి ఆలయంలో పూజారి చౌదరి సత్యారాజు సమక్షంలో పూజలు నిర్వహించారు. గంటస్థంబం వద్ద నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మజ్జిగ చలివేంద్రాన్ని గంటా నూకరాజు, 3వ డివిజన్ జనరల్ సెక్రటరీ గొలగాని నరేంద్రకుమార్ లు ప్రారంభించారు. జన్మదినాన్ని పురస్కరించుకొని నేరళ్లవలసలో ఉన్న శ్రీ సద్గురు సాయి ఆశ్రమంలో లోకేష్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి దౌలపల్లి హరీష్ ఏర్పాటు చేసిన విందును గంటా నూకరాజు ప్రారంభించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి గంటా నూకరాజుకి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గాడు చిన్నికుమారి లక్ష్మి మాట్లాడుతూ 2000వ సంవత్సరంలో భీమిలి మున్సిపల్ కౌన్సిలర్ గా రాజకీయరంగ ప్రవేశం చేసి, ఎవరూ ఊహించని రాజకీయ శక్తిగా నేడు ఎదిగారని అన్నారు. భీమిలి మన్సిపాలిటీగా ఉండేటప్పుడు ఆయనతో కలసి పనిచేసిన రోజులు నాకు ఎంతో అనుభూతిని ఇచ్చాయని అన్నారు. ఇంకా రాష్ట్ర రాజకీయాల్లో సముచిత స్థానం లభించాలని, అంచెలంచెలుగా ఎదగాలని గాడు చిన్నికుమారి లక్ష్మి ఆకాంక్షించారు. 3వ వార్డు ప్రధాన కార్యదర్శి గొలగాని నరేంద్రకుమార్ మాట్లాడుతూ గంటా నూకరాజు కౌన్సిల్ లో ఉన్నా, ఎక్కడ ఉన్నా ప్రజలకు విశిష్టమైన సేవల%శీ%దించడంలో ముందుంటారని అన్నారు. ఆయన అధ్యక్షులుగా ఉన్న కమిటీలో నేను పనిచేయడం నా అదృష్టమని అన్నారు. మాజీ కౌన్సిలర్ పిట్టా సురేష్ మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులను ఎంతలా ఇబ్బందులకు గురిచేస్తున్నా దీటుగా ప్రభుత్వ తప్పిదాలను ఎత్తిచూపడంలో వారికి వారే చాటి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శరగడ అప్పారావు, 1వ వార్డు అధ్యక్షులు తమ్మిన సూరిబాబు,టిడిపి సీనియర్ నాయకులుచిలకా నర్సింగరావు, గాడు అప్పలనాయుడు, 3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ, బోయి రమాదేవి, గోడి అరుణ, కాసరపు నాగరాజు, పెంటపల్లి యోగీశ్వ రావు, మారోజు సంజీవకుమార్, కనకల అప్పల నాయుడు, షేక్ అన్వార్ హుస్సేన్, ఎంపిటిసి కోరాడ రమణ, కారి అప్పారావు, గరికిన కింగ్, సంకురుబుక్త జోగారావు, వాడమొదలు సత్యారావు, కొక్కిరి అప్పన్న, లోకేష్ యువజన ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శిలు తుపాకుల సంతోష్ రాజ్, దౌలపల్లి హరీష్, వాసుపల్లి వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యుడు సురేష్ ప్రభును కలిసిన గంకల కవిత అప్పారావు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : రాజ్యసభ సభ్యుడు సురేష్ ప్రభును మంగళవారం నాడు విశాఖ విమానాశ్రయానికి చేరుకున్నారు.ఈ సంద ర్భంగా నగర 48వ వార్డ్ కార్పొరేటర్,జీవీఎంసీ బీజేపీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ముఖ్యంగా నగరంలో గల కొండవాలు ప్రాంతంపు సమస్యలు పై కేంద్ర మంత్రికి గంకల వివరించారు. ప్రధానమంత్రి భారత్‌దేశాన్ని ఉన్నత స్థానంలో నిలిపేందుకు యత్నం చేస్తు న్నారని తెలిపారు.

కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ ఎనిమిదేళ్ల పాలనను ప్రజలు స్వీకరిస్తు న్నారని తెలిపారు. ఏపీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఉతరాంధ్ర ఎమ్ఎల్‌సి పి.వి.ఎల్.ఎన్ మాధవ్, మాజీ శాసన సభ్యులు విష్ణు కుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ విద్యార్థులు సామాజిక పునర్నిర్మాణంపై దృష్టి పెట్టాలి



గాజువాక (విజయభాను న్యూస్ ): ఇంజనీరింగ్ విద్యార్థులు నౌకలు,రోడ్లు, భవనాల నిర్మాణం పైనే కాకుండా సామాజిక పునర్నిర్మాణంపై కూడా దృష్టి పెట్టాలని జాతీయ సేవా పథకం విశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. సబ్బవరం లోని ఇండియన్ మారిటైమ్ యూనివర్సిటీ బి.టెక్. ద్వితీయ సంవత్సర విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన "సామాజిక సమస్యలు- పరిష్కారాలు" అనే సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా ప్రసంగిస్తూ- విద్యాధికులు అందరూ సామాజిక సమస్యల పరిష్కారానికి ముందుకు రావాలని అన్నారు. మన సమాజాన్ని మనమే సంస్కరించుకోవాలి అని అన్నారు. అనంతరం కుల వివక్షత, మతకలహాలు, బాల్యవివాహాలు, మత్తుపదార్థాలు- మాదక ద్రవ్యాలు, మహిళలపై దాడులు, చిన్నారులపై జరుగుతున్న లైంగిక హింస, బాలల అక్రమ రవాణా, బాల కార్మిక వ్యవస్థ, ప్రాణాంతక వ్యాధులు, పర్యావరణ కాలుష్యం తదితర సమస్యలపై విద్యార్థులు సమర్పించిన పత్రాలను ఆమె పరిశీలించారు. వాటిలో ప్రతిభ కనబరిచిన వారికి సర్టిఫికెట్లను ఆమె అందజేశారు. వీరిని ఐ.ఎమ్. యు. విశాఖపట్నం క్యాంపస్ డైరెక్టర్ ఆచార్య కేశవ దేవ్ మరియు అధ్యాపక బృందం అభినందించారు.

# దేవాదాయ శాఖకు ఇన్‌చార్జ్ సహాయ కమీషనర్



అనకాపల్లి విజయభాను ...: అనకాపల్లి జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ నూతన ఇన్‌చార్జ్ సహాయ కమిషనర్ నియమితులయ్యారు.

బుధవారం బండారు ప్రసాద్ నూకాంబిక ఆలయంలోని దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమీషనర్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.

ఈసందర్భంగా ఆయనకు పలు దేవాలయాల కార్యనిర్వాహణాదికారులు సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

# సంచార పశు ఆరోగ్య సేవ ప్రారంభం



అనకాపల్లి విజయభాను ....రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాధ్ వైఎస్ఆర్ సంచార పశు ఆరోగ్య సేవ ప్రారంబించారు. రింగ్‌రోడ్‌లోని పార్టీ కార్యాలయం వద్ద, ఇందుకు సంభందించిన, మొబైల్ అంబులెన్స్‌ను జెండా ఊపి పాడి రైతులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులు ఈ సేవలను వినియోగించుకోవాలన్నారు. పాడి రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. పశువులకు అన్ని రకాల సేవలను ఈ సంచార పశువైద్య అంబులెన్స్ ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖాధికారులతో పాటు, వైసీపీ నాయకులు దంతులూరి దిలీప్ కుమార్, జాజుల రమేష్, ఎంపిపి గొర్లి సూరిబాబు, మళ్ల బుల్లిబాబు, పలకా రవి, సూరిశెట్టి రమణ అప్పారావు, పెతకంశెట్టి జగన్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# చిత్రకారుడు శీలా వీర్రాజు మృతికి ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ సంతాపం



విజయనగరం(విజయభాను న్యూస్) : ప్రముఖ కథా రచయిత, కవి, చిత్రకారుడు శీలా వీర్రాజు మృతి పట్ల ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడెమీ మాజీ చైర్మన్ అదపాక సత్యా రావు తీవ్ర సంతాపం తెలియజేసారు. వీర్రాజు తో పాటు సమాచార, పౌర సంబంధాల శాఖ లో కలిసి పని చేసిన రోజులను సత్యా రావు ఒక ప్రకటన లో గుర్తు చేసుకున్నారు.

ఆత్మీయత కలబోసిన ఒక బహు ముఖ ప్రజ్ఞాశాలి ని కోల్పోయామని ఆయన కొనియాడారు. వీర్రాజు ఆత్మ కు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ని సత్యా రావు తెలిపారు.



**సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను కలిసిన మేకపాటి విక్రమ్ రెడ్డి. ఆత్మకూరు ఉప ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయనున్న మేకపాటి విక్రమ్ రెడ్డి.ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేతుల మీదుగా బీ ఫారం అందుకున్న విక్రమ్ రెడ్డి. హాజరైన మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కాకాణి గోవర్ధన్ రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి..**



**విశాఖ డైరీ వైస్ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ బుధవారం రాష్ట్ర పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు మరియు వాణిజ్యం, సమాచార సాంకేతిక శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ను మింది గ్రామంలోని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు.**

## ఆంబులెన్స్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

శ్రీకాకుళం : ఆంబులెన్స్ మెంటెనెన్స్ చూడాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ డిఎంహెచ్‌ఓను ఆదేశించారు. బుధవారం ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ఆంబులెన్స్ ను ప్రారంభించారు. రాజ్యసభ సభ్యులు సురేష్ ప్రభాకర్ ప్రభు తన ఎంపి లాడ్స్ నుండి జిల్లాకు అడ్వాన్డ్ లైఫ్ సపోర్ట్ గల ఒక ఆంబులెన్స్ సమకూర్చినట్లు ఆయన చెప్పారు. ఆంబులెన్స్ వాహనానికి ఒక డ్రైవర్, డీజిల్, మెంటెనెన్స్ చూడాలని ఆయన డిఎంహెచ్‌ఓ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. మీనాక్షి, నైపుణ్యాభివృద్ధి అధికారి గోవిందరావు, డాక్టర్ కృష్ణ మోహన్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యాభివృద్ధి భవనానికి శంకుస్థాపన

***- నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్***

శ్రీకాకుళం : నైపుణ్యాభివృద్ధి శిక్షణ భవనం త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ పేర్కొన్నారు. బుధవారం ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ఏర్పాటు చేసిన నైపుణ్యాభివృద్ధి భవనంనకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యసభ సభ్యులు సురేష్ ప్రభాకర్ ప్రభు తన ఎంపి లాడ్స్ నుండి జిల్లాకు నైపుణ్యాభివృద్ధి భవనానికి 70 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు చెప్పారు. ఇందులో భవన నిర్మాణానికి 40 లక్షల రూపాయలు, ఆదునాతన నైపుణ్యాభివృద్ధి ల్యాబ్ ఎక్యూప్ మెంట్ కు 30 లక్షల రూపాయలు కేటాయించినట్లు ఆయన పేర్కొన్నారు. భవన నిర్మాణం త్వరితగతిన పూర్తి చేస్తే జిల్లా యువతకు ఉపయోగ పడుతుందని తెలిపారు.

# నేను దక్షిణాది సినిమాకు పెద్ద అభిమానిని

## - రణబీర్ కపూర్





'నేను దక్షిణాది సినిమాకు పెద్ద అభిమానిని. రజనీ కాంత్, కమల్‌హాసన్, చిరం జీవి, పవన్‌కల్యాణ్, ప్రభాస్ అంటే చాలా ఇష్టం. తారక్, రామ్‌చరణ్ నాకు మంచి మిత్రులు' అని బాలీవుడ్ హీరో రణబీర్ కపూర్ అన్నారు. ఆయన హీరోగా నటించిన 'బ్రహ్మాస్త్ర' చిత్రం మొదటి భాగం సెప్టెంబర్ 9న విడుదల కానుంది. అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో అమితాబ్ బచ్చన్, నాగార్జున, అలియాభట్ కీలక పాత్రధారులు. రాజ మౌళి సమర్పిస్తున్నారు. ప్రమోషన్‌లో భాగంగా చిత్ర బృందం విశాఖ పట్నంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. 'సినిమా అంగీ కరించేందుకు రణ్‌బీర్ కపూర్ అనుసరించే విధానం నాకు ఆశ్చర్యం కలిగించింది. ఈ ప్రాజెక్ట్‌లో నేను భాగం కావడానికి కరణ్ జోహార్ కారణం. కథ నచ్చితే సమర్పకుడిగా వ్యవహ రించాలని కరణ్ నన్ను కోరారు. దర్శకుడు అయాన్ ముఖర్జీ 'బ్రహ్మాస్త్ర' కథ చెప్పిన తీరు నచ్చింది. అతను రూపొం దించిన విజువల్స్ చూపిస్తే 'సినిమా పరిశ్రమకు మరో పిచ్చోడు దొరికాడు అనిపించింది.

రణబీర్ కథ వినకుండా మనిషిని చూసి సినిమాను ఓకే చేస్తాడట. అది మనిషిని జడ్జ్ చేసేవారికే సాధ్య పడుతుంది' అని రాజమౌళి ఈ సందర్భంగా మాట్లా డారు. ఇదిలా వుంటే రణబీర్‌కు విశాఖ వాసులు గజ మాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇప్పటికే విడుదలైన టీజర్‌ను, కొన్ని పాత్రలకు సంబంధించిన లిటిల్‌బిట్స్‌ను ప్రేక్షకుల కోసం ప్రదర్శించారు.

జూన్ 15వ తేదీన మూవీ ట్రైలర్‌ను విడుదల చేయ బోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.

# చేయాల్సింది ఇంకా ఉంది



నటనలో తనకెప్పుడూ సంతృప్తి దొరకలేదని చెబుతున్నది అగ్ర నాయిక కీర్తి సురేష్. ప్రతి సినిమా తనకు ఇంకా బాగా నటించాల్సిన విషయాన్ని గుర్తు చేస్తుందని అంటున్నదామె. ఇటీవలే మహేష్ బాబు 'సర్కారు వారి పాట' చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చిన కీర్తి..అటు తమిళంలో 'సాని కాయిదమ్' అనే డీగ్లామర్, రివేంజ్ క్యారెక్టర్‌లో నటించి మెప్పించింది. నటిగా ఇలా రెండు తరహా చిత్రాలను సమతూకం చేసుకోవాలని భావిస్తున్నట్లు ఆమె తెలిపింది.

కీర్తి సురేష్ మాట్లాడుతూ..'సాని కాయిదమ్' తరహా పాత్రలు చేయడానికి ఎంత ఇష్టపడతానో, కమర్షియల్ చిత్రాల్లో నటించడానికీ అంతే ఆసక్తిగా ఎదురుచూస్తాను. వేటికవి కొత్తగా ఉండే సినిమాల్లో నటించినప్పుడే నటిగా నాలోని వైవిధ్యాన్ని ప్రేక్షకులు చూడగలరు. నా సినిమాలను నేను చూసుకోను. అలా చూస్తే నా నటనలోనే చాలా తప్పులు కనిపిస్తాయి. ఇంకా బాగా నటించాల్సింది కదా అనిపిస్తుంటుంది. విరామం దొరికితే కుటుంబంతో కలిసి కేరళ వెళ్తుంటాను. నా కుక్క పిల్ల నైకీతో ఆడుకుంటాను' అని చెప్పింది. ప్రస్తుతం కీర్తి తమిళంలో 'మామన్నన్', మలయాళంలో 'వాశి', తెలుగులో నాని సరసన 'దసరా', చిరంజీవికి సోదరి పాత్రలో 'భోళా శంకర్' చిత్రాల్లో నటిస్తున్నది.

# ఫ్రెంచ్ ఓపెన్‌లో సానియా జోడి ఓటమి..



పారిస్: ఫ్రెంచ్ ఓపెన్ మహిళల డబుల్స్ మూడవ రౌండ్‌లో సానియా మీర్జా జోడి ఓటమి పాలైంది. సానియా మీర్జా, చెక్ రిపబ్లిక్ పార్ట్నర్ లూసీ హడెక్కా తీవ్రంగా పోరాడినా ఆ జంటకు పరాజయం తప్పలేదు. అమెరికా జోడి కోకో గాఫ్, జెస్సికా పెగులా చేతిలో 6-4, 6-3 స్కోర్‌తో సానియా జోడి ఓటమిని చవిచూసింది. నిజానికి ఈ మ్యాచ్‌లో సానియా, హడెక్కా అద్భుతమైన ఆటను ప్రదర్శించారు. కానీ యువ అమెరికా జోడి దూకుడు ముందు సానియా జోడి నిలువలేకపోయింది. లోయర్ ఫోర్‌హ్యాండ్ షాట్లతో మీర్జా ఆకట్టుకున్నా.. హడెక్కా బేస్‌లైన్ షాట్లతో పవర్ గేమ్ ఆడినా.. కీలక సమయాల్లో మాత్రం అమెరికా ప్లేయర్లు పాయింట్లను తమ ఖాతాలో వేసుకున్నారు. తొలి సెట్‌లో ఓ దశలో సానియా బ్రేక్ పాయింట్ సాధించినా ఆ తర్వాత మ్యాచ్‌పై పట్టు సాధించలేకపోయారు. రెండవ సెట్ ఆరంభంలో ఇండో చెక్ జోడి దూకుడును ప్రదర్శించింది. పెగులా సర్వీస్‌ను బ్రేక్ చేశారు. 2-0 ఆధిక్యాన్ని సాధించినా.. అనవసర తప్పిదాలతో సానియా జోడి మ్యాచ్‌ను చేజార్చుకున్నది.

# ఫ్రెంచ్ ఓపెన్ క్వార్టర్ ఫైనల్స్‌లో రఫెల్ నాదల్ విజయం



న్యూఢిల్లీ : ఫ్రెంచ్ ఓపెన్‌లో స్పెయిన్ ఆటగాడు రఫెల్ నాదల్ మరోసారి అదరగొట్టాడు. బుధవారం జరిగిన పురుషుల సింగిల్స్ విభాగం క్వార్టర్ ఫైనల్స్‌లో ప్రత్యర్థి, ప్రపంచ నంబర్ 1 నొవాక్ జకోవిచ్‌ను ఓడించి... సెమీస్ కు చేరుకున్నారు. క్వార్టర్ ఫైనల్స్‌లో 6-2, 4-6, 6-2, 7-6 (7/4) తేడాతో నాదల్ పై చేయి సాధించారు. ఈ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో నాదల్ సెమీస్ చేరడం ఇది 15వ సారి. ఫైనల్ బెర్త్ కోసం తొలి సెమీ ఫైనల్లో నాదల్, అలెగ్జాండర్ జ్వెరేవ్ (జర్మనీ) తలపడ నున్నారు.

జకోవిచ్ ను ఓడించిన అనంతరం నాదల్ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. '

నేను చాలా ఎమోషనల్. నా వరకు ఇది అద్భుతమైన ఆట తీరు ప్రదర్శించా.

జకోవిచ్‌తో పోటీ పడటం అతిపెద్ద సవాలు. అతడిని ఓడించాలంటే మ్యాచ్‌లో మొదటి నుంచి చివరి వరకు మనలో అత్యుత్తమ ప్రతిభను కనబర్చాలి' అని ఉద్వేగానికి లోనయ్యాడు.

## సినీ పరిశ్రమలో విషాదం..

# ప్రముఖ సింగర్ కేకే హఠాన్మరణం



కోల్‌కతా : సినీ పరిశ్రమలో విషాదం చోటు చేసుకున్నది. ప్రముఖ సింగర్ కేకే పేరొందిన కృష్ణకుమార్ కున్నత్ (53) హఠాన్మరణం చెందారు. కోల్‌కతాలో బుధవారం రాత్రి సంగీత ప్రదర్శన ఇచ్చారు. ఆ తర్వాత హోటల్‌కు చేరుకున్న తర్వాత గదిలోనే కుప్పకూలినట్లు సమాచారం. ఆ తర్వాత ఆయనను వెంటనే ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు సీఎంఆర్‌ఐ దవాఖాన వైద్యులు పేర్కొన్నారు.

## చివరి శ్వాస వరకు గానమే.. లైవ్ కాన్సర్ట్‌లో సింగర్ కేకే మాటలివే..!



ప్రముఖ సంగీత గాయకుడు కేకేగా ప్రఖ్యాతిగాంచిన కృష్ణకుమార్ కున్నత్ బుధవారం రాత్రి హఠాన్మరణం చెందారు. ఈ వార్త యావత్ సినీ సంగీతాభిమానులను దిగ్భ్రాంతికి గురి చేసింది. ఇక కేకే లేడన్న వార్తను ఆయన అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. కోల్‌కతాలో లైవ్ కాన్సర్ట్‌లో కేకే పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు పాటలు పాడారు. ఈ క్రమంలోనే అస్వస్థతకు గురైన కేకే.. ఆ తర్వాత కొద్ది సేపటికి మృతి చెందినట్లు వార్తలు రావడంతో అభిమానులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. కోల్‌కతాలోని గురుదాస్ కాలేజీ ఫెస్ట్‌లో లైవ్ కాన్సర్ట్‌లో కేకే పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాటలు పాడుతున్న తరుణంలో కేకే ఆరోగ్యం క్షీణించింది. ఓ వైపు ఇబ్బంది అనిపించినా మరో వైపు ప్రేక్షకులను అలరిస్తూ పాటలు పాడారు.

## సింగర్ కేకే తెలుగులో పాడిన హిట్ సాంగ్స్ ఇవే..



సింగర్ కెకె ప్రముఖ నేపథ్య గాయకుడు కృష్ణకుమార్ కున్నత్ బుధవారం రాత్రి హఠాన్మరణం చెందిన విషయం తెలిసిందే. లైవ్ కాన్సర్ట్‌లో పాటలు పాడిన కేకే ఇబ్బందిపడగా.. ఆ తర్వాత ఈవెంట్‌ను ముగించుకొని హోటల్‌కు చేరిన తర్వాత కుప్పకూలిపోయారు. ఆ తర్వాత హాస్పిటల్‌కు తరలించగా.. మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కేకే ఆగస్ట్ 23న, 1968 న్యూఢిల్లీలో సీఎస్ మీనన్, కున్నత్ కనకవల్లి దంపతులకు జన్మించారు. ఆయన ఢిల్లీ మౌంట్ సెయింట్ మెరీస్ స్కూల్‌లో విద్యనభ్యసించారు. విద్యాభ్యాసం అనంతరం ఆ తర్వాత కేకే హోటల్ ఇండస్ట్రీలో మార్కెటింగ్ అసోసియేట్‌గా కొద్దికాలం పని చేశారు. ఆ తర్వాత సంగీతంపై మక్కువతో ముంబైకి మకాం మార్చాడు.

ఏఆర్ రెహమాన్ సంగీత దర్శకత్వంలో నేపథ్య గాయకుడిగా..

కేకేపై కిశోర్‌కుమార్, ఆర్డీ బర్మన్ ప్రభావం చూపారు. అలాగే మైఖేల్ జాక్స్, బీ జోయెల్, బ్రయాన్ ఆడమ్స్, లెడ్ జెప్పెలిన్ కేకే అభిమాన గాయకులు. 1996లో తమిళంలో వచ్చిన ఏఆర్ రెహమాన్ సంగీత దర్శకత్వంలో వచ్చిన కాదల్ దేశం (తెలుగులో ప్రేమ దేశం) చిత్రంతో నేపథ్య గాయకుడిగా పరిచయమయ్యాడు. ఈ చిత్రంలో 'కల్లూరి సలై', హలో డాక్టర్' పాటలు పాడారు. తెలుగులో 'కాలేజీ స్టైలే'.. హలో డాక్టర్' పాటలను సైతం ఆలపించగా.. సూపర్ హిటయ్యాయి. 1999లో 'హమ్ దిల్ దే చుకే సనమ్' చిత్రంలో 'తడప్ తడప్'తో బాలీవుడ్ ప్లేబ్యాక్ సింగర్‌గా అరంగేట్రం చేశాడు. అయితే, దీనికి ముందు గుల్జార్ 'మాచిస్'లోని 'ఛోడ్ ఆయే హమ్' పాటలో కొంత భాగాన్ని పాడాడు.

అదే సంవత్సరంలో లెస్లీ లూయిస్ సంగీతం సమకూర్చిన 'పాల్' పేరుతో తన తొలిసోలో ఆల్బమ్‌ను విడుదల చేశారు. 1999 క్రికెట్ ప్రపంచ కప్ సమయంలో భారత క్రికెట్ జట్టు మద్దతు కోసం 'జోష్ ఆఫ్ ఇండియా' పాటలోనూ కేకే కనిపించాడు. దాదాపు మూడు దశాబ్దాల సుదీర్ఘ కెరీర్‌లో కేకే హిందీలో దాదాపు 500కుపైగా, తెలుగు, బెంగాలీ, కన్నడ, మలయాళీ భాషల్లోనూ దాదాపు 200కుపైగా పాటలను పాడాడు. కెరీర్‌లో ఉత్తమ గాయకుడిగా ఎన్నో అవార్డులను అందుకున్న కేకే తన చిన్ననాటి స్నేహితురాలు జ్యోతికృష్ణను 1991లో వివాహం చేసుకున్నాడు. వారిద్దరికి నకుల్, తామర అనే ఇద్దరు పిల్లలున్నారు. కెరీర్‌లో ఎన్నో హిట్ సాంగ్స్‌ను ఆలపించి ఎంతో మంది సంగీత అభిమానుల మన్నలు పొందిన కృష్ణకుమార్ కున్నత్ చివరి శ్వాస వరకు పాటలు పాడాడు.

కేకే తెలుగులో సూపర్ హిట్స్ సాంగ్స్

కృష్ణకుమార్ కున్నత్ ఏఆర్ రెహమాన్ సంగీత దర్శకత్వంలో తెలుగులో వచ్చిన ప్రేమ దేశం చిత్రంలో ప్లేబ్యాక్ సింగర్‌గా పరిచయమయ్యాడు. ఈ చిత్రంలో కాలేజీ స్టైలే, హలో డాక్టర్ పాటలు ఆలపించగా.. రెండు సూపర్ హిటయ్యాయి. ఇంద్రా, సంతోషం, ఘర్షణ, గుడుంబా శంకర్, నువ్వేనువ్వే, సైనికుడుతో పాటు పలు చిత్రాల్లో పాటలు పాడారు. ఇద్రా చిత్రంలో 'దాయి దాయి దామ్మా', నేనున్నాను చిత్రంలో 'ఐ ఆమ్ వెరీ సారీ', ఘర్షణలో 'చెలియ చెలియ', వాసులో 'పాటకు ప్రాణం', ఖుషిలో 'యే మేరా జహా', నువ్వునేను చిత్రంలో 'నీకోసమే ఈ అన్వేషణ నీ ధ్యాసలో ఈ ఆలాపన', నా ఆటోగ్రాఫ్ చిత్రంలో 'గుర్తుకొస్తున్నాయి', ఆర్యలో 'ఫీల్ మై లవ్', 'జల్సా'లో మై హార్ట్', లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ సినిమాలో 'లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్', 'ప్రేమకావాలి'లో 'మనసంతా ముక్కలు చేసి' తదితర ఎన్నో తెలుగు హిట్ పాటలను కేకే ఆలపించారు. ఆయన మృతికి పలువురు తెలుగు సంగీత దర్శకులు సంతాపం ప్రకటించారు.

## కేకే తల, ముఖంపై గాయాలు..?

# పోస్టుమార్టంలో తేలనున్న కారణాలు..!



ప్రముఖ బాలీవుడ్ గాయకుడు కృష్ణకుమార్ కున్నత్ మంగళవారం రాత్రి హఠాన్మరణం చెందిన విషయం తెలిసిందే. లైవ్ ఈవెంట్‌లో పాల్గొన్న ఆయన అస్వస్థతకు గురైనట్లు సమాచారం. ఆ తర్వాత హోటల్ చేరుకున్న అనంతరం ఆయన కుప్పకూలిపోయాడు. రాత్రి 10.30 గంటల సమయంలో కలకత్తా మెడికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ కి తరలించగా.. అక్కడ వైద్యులు మృతి చెందినట్లు ధ్రువీకరించారు. అయితే, కేకే గుండెపోటుతో మృతి చెందినట్లు వార్తలు వస్తుండగా.. పూర్తి కారణాలు తెలియరాలేదు.

మరికొద్దిసేపట్లో ఆయన పార్థివ దేహానికి ఎస్-ఎస్‌కేఎం ఆసుపత్రిలో వైద్యులు పోస్టుమార్టం నిర్వహించనున్నారు. పోస్టుమార్టం నివేదికలో మృతి గల కారణాలు స్పష్టంగా తెలియనున్నాయి. అయితే, కేకే మృతికి సంబంధించి మరో షాకింగ్ విషయం వెలుగులోకి వచ్చింది. కేకే ఆసుపత్రికి చేరిన సమయంలో తల, ముఖంపై గాయం గుర్తులున్నట్లు సమాచారం. గాయం ఎలా అయ్యిందనే తెలియాల్సి ఉంది. గాయం కారణంగానే మృతి చెందారా? లేదంటే గుండెపోటుతో మృతి చెందారా? అనే విషయం పోస్టుమార్టం నివేదికలో తేలిపోనున్నది.మరో వైపు కేకే మరణంపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు అసాధారణ మరణంగా కేసు నమోదు చేశారు. ఈవెంట్ నిర్వాహకులు, హోటల్ సిబ్బందిని పోలీసులు విచారించే అవకాశం ఉన్నది. ఇదిలా ఉండగా.. కేకే కుటుంబ సభ్యులు ముంబై నుంచి కోల్‌కతాకు చేరుకున్నారు. పోస్టుమార్టం అనంతరం కేకే భౌతిక కాయాన్ని ముంబైకు తరలించనున్నారు. అయితే, విమానాశ్రయంలో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం గన్ సెల్యూట్ చేయనుందని సీఎం మమతా బెనర్జీ తెలిపారు.

# నైపుణ్య అభివృద్ధి శిక్షణ కేంద్రానికి శంకుస్థాపన చేసిన రాజ్యసభ సభ్యులు డా.సురేష్ ప్రభు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ లో స్కిల్ డెవలప్మెంట్ పనితీరు చాలా బాగుందని రాజ్యసభ సభ్యులు డా. సురేష్ ప్రభు అన్నారు. బుధవారం గాజువాక ప్రభుత్వ స్టీల్ సిటీ ఐటిఐ ప్రాంగణంలో 70లక్షలు ఎంపీ నిధులతో నిర్మించనున్న నైపుణ్య అభివృద్ధి శిక్షణ కేంద్రానికి ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పదమూడు జిల్లాలో 9కోట్ల 10 లక్షలతో నైపుణ్య అభివృద్ధి శిక్షణ కేంద్రాలను నిర్మిస్తునట్లు తెలిపారు. ఇందులో భవన నిర్మాణానికి 40 లక్షల రూపాయలు, ఆదునాతన నైపుణ్యాభివృద్ధి ల్యాబ్ ఎక్విప్ మెంట్ కు 30 లక్షల రూపాయలు కేటాయించినట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు సర్టిఫికెట్ కన్నా విజ్ఞానం ముఖ్యమని, రానున్న రోజులలో నైపుణ్య అభివృద్ధి శిక్షణ కేంద్రాలను యూనివర్సిటీలకు అనుసంధానం చేసే ఆలోచనలలో కేంద్రం వుందని, నైపుణ్య శిక్షణను మరింత అభివృద్ధి చేసేందుకు మేకిన్ ఇండియా అనే నినాదాన్ని ప్రధాన మంత్రి తీసుకువచ్చారని, గాజువాక పారిశ్రామిక ప్రాంతంలో వెల్డింగ్ శిక్షణ కేంద్రాలు ఎక్కువగా వున్నాయిన్ని వీటి వలన యువతకు ఉపాధి అవకాశాలు ఎక్కువగా కలుగుతాయని అన్నారు. అనంతరం గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ జిల్లా కేంద్రంగా గాజువాక ప్రాంతంలో ఐదు ఎకరాలు విస్తరణలో ఈ శిక్షణ కేంద్రాని నిర్మించడం ఎంతో ఆనందకరమైన విషయమని అన్నారు. భవన నిర్మాణం త్వరితగతిన పూర్తి చేస్తే జిల్లా యువతకు ఉపయోగ పడుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎమ్. ఎల్. సి.లు వరుదు కళ్యాణి, మాధవ్, రఘువర్మ, ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండీ సత్యనారాయణ , ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ రామ కోటి రెడ్డి, ఐటీఐ కాలేజ్ ప్రిన్సిపాల్ సుధాకర్, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# ఓ వైపు వ్యాయామం.. మరోవైపు వ్యక్తిత్వ వికాసం..

## - ఉత్సాహంగా ఉల్లాసంగా శ్రీమతి వైజాగ్ పోటీదారుల శిక్షణలు







విశాఖపట్నం సిటీ (విజయభాను న్యూస్): శ్రీమతి వైజాగ్ కాంటెస్ట్ లో పోటీదారులు అందం, అభినయంతో పాటు వ్యక్తిత్వ వికాసం పెంపొందించుకున్నారు. దీంతో పాటు వ్యాయామాలు, యోగా జుంబా వంటి వాటిలో తర్ఫీదు పొందుతున్నారు. రేస్ ఎంటర్టైన్మెంట్స్, డ్రీమ్స్ ఎంటర్టైన్మెంట్స్ సంయుక్త నిర్వహణలో జూన్ 4న జరగబోయే ఫైనల్ పోటీలో నిలిచిన 18 మంది అతివలు అన్ని అంశాలలో తమ ప్రతిభా పాటవాలను కనబరుస్తున్నారు. దీంట్లో భాగంగా బుధవారం సాయంత్రం సిరిపురం లో వరుణ్ ఫిట్నెస్ సెంటర్ లో వ్యాయామాలు చేశారు. అలాగే జుంబా డాన్సులు చేసి ఫిట్నెస్ మంత్ర పై దృష్టిసారించారు. మహిళా ఫిట్నెస్ ట్రైనర్ పర్యవేక్షణలో వీళ్ళు శిక్షణ పొందారు. అత్యాధునిక పద్ధతుల్లో తీర్చిదిద్దిన వరుణ్ ఫిట్నెస్ సెంటర్ల వీరంతా ఉల్లాసంగా, ఉత్సాహంగా వ్యాయామాలు జుంబా డాన్స్ లు చేసి అందులో మెలకువలు నేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో వరుణ్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ దేవ్, వరుణ్ బజాజ్ సీఈఓ ఆదారి శ్రీనివాస్ , ఈవెంట్ మేనేజర్లు దాడి రవి కుమార్ , అష్రఫ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.







సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను కలిసి అమరావతిలో కొత్తగా నిర్మించిన శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం ప్రారంభోత్సవానికి ఆహ్వానించిన టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి. ఈ నెల 04నుంచి విగ్రహ ప్రతిష్టకు సంబంధించిన పూజా కార్యక్రమాలు ప్రారంభం, 09న విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ, మహా సంప్రోక్షణ కార్యక్రమాలు. ముఖ్యమంత్రికి స్వామివారి ప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వచనం ఇచ్చిన టీటీడీ వేద పండితులు

# విశాఖ శారదా పీఠాధిపతి చేతులమీదుగా నూతన ధ్వజస్తంభం ప్రతిష్ట కార్యక్రమం





సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామి వారి అనుబంధ దేవాలయం అయినటువంటి శ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ధ్వజ స్తంభం ప్రతిష్ట కార్యక్రమానికి విశాఖ శారదా పీఠాధిపతి శ్రీ స్వరూప నందేంద్రా సరస్వతి మహాస్వామి ముఖ్య అతిథిగా హాజరై ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ ఎన్నో నారసింహ క్షేత్రాలు ఉన్నప్పటికీ సింహగిరి కొండపై వెలసిన క్షేత్రంలో వరాహ అవతారం నరసింహ అవతారం ఎంతో విశిష్టత కలదని అంతే కాకుండా నారసింహ క్షేత్రం తో పాటుగా శివాలయ దర్శనం కూడా ఇక్కడ లభిస్తుందని హూద్ హూద్ లో పాడైన ధ్వజ స్తంభం స్థానంలో నూతన ధ్వజస్తంభం ఏర్పాటు చేయడం సంతోషం అని అన్నారు ఈ సందర్భంగా సింహాద్రి నాధుని ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం అధికారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ ఓ ఎం వీ సూర్య కళ ట్రస్టు బోర్డు సభ్యులు గంట్ల శ్రీనుబాబు ఇతర సభ్యులు దేవస్థానం అధికారులు వైధికులు పాల్గొన్నారు.

# అప్పన్న ధ్వజస్తంభానికి బంగారు పూతకి అనుమతి కోరుతూ సిఎంఆర్ అధినేత పత్రం అందజేత



సింహాచలం (విజయభాను న్యూస్) : శ్రీ శ్రీ శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి ప్రధాన దేవాలయం ధ్వజ స్తంభము నకు కాపర్ పై బంగారం పూత గాను దాత సీఎంఆర్ అధినేత వెంకటరమణ ముందుకు వచ్చి ఆలయ ఈఓ సూర్య కళ సమక్షంలో అనుమతి కోరారు ఈ సందర్భంగా ఆలయ ఈఓ కి వినతి పత్రం సమర్పించారు దీనిపై ఎస్టిమేషన్ లెక్కించి దాతకు తెలపనున్నట్టు అధికారులు తెలిపారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com